

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 14, ఫిబ్రవరి 2026 16 పేజీలు

# ఉమ్మడి వరంగల్‌లో.. హస్తం హవా



మొత్తం 12 మున్సిపాలిటీలు..

231 వార్డులు

కాంగ్రెస్ 135 వార్డుల కైవసం

బీఆర్ఎస్ 86, బిజెపి 7. ఇండిపెండెంట్లు 10 సిపిఐ 2 సిపిఎం ఒకటి

తొర్రూర్‌లో నెగ్గిన బీ ఆర్ఎస్

అదే తరహాలో వర్ధన్నపేటలో పుంజుకున్న బీ ఆర్ఎస్..

కేసముద్రంలో హంగు

మహబూబాబాద్ బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటా పోటీ

జనగాం బీ ఆర్ఎస్ విజయం అంచున...

హన్మకొండ బ్యూరో.ఫిబ్రవరి 13.(ప్రభాతవార్త) : ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ తన సత్తా చాటుకుంది. రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ఆరు పథకాల పేరుతో ప్రజల్లో నాటుక పోయి ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 12 మున్సిపాలిటీలో కైవసం చేసుకోవడానికి ప్రయత్నం చేశారు. ఎన్నికల కమిషనర్ కమిషనర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చిన మొదటి నుండి అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొని చివరకు శుక్రవారం రిజల్ట్స్ తో ముగింపు పలికారు పలికారు. మహబూబాబాద్ కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రాలలో పోటాపోటీ పడి కాంగ్రెస్ టీఆర్ఎస్ సరి సమానమైన స్థానాలు గెలిచి హంగుకు దారి తీసే పరిస్థితులు నెలకొల్పారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ సత్తా చూపినప్పటికీ కాంగ్రెస్ చైర్మన్ పదవిని చేజిరించుకునే పరిస్థితి నెలకొన్నాయి. అదే మాదిరిగా వర్ధన్నపేట నియోజకవర్గం మున్సిపాలిటీలో ఆరు రమేష్ తిరిగి టిఆర్ఎస్ పార్టీలో చేరినప్పటి నుండి అక్కడి టిఆర్ఎస్ కార్యకర్తలకు ఉత్సాహం చేకూరింది.

అదే ఉత్సాహంతో ఎన్నికల బరిలో కాంగ్రెస్ కంటే రెండు సీట్లు ఎక్కువనే సంపాదించడం గమనార్హం. జనగాం జిల్లా జనగా మున్సిపాలిటీ గాను 30 వార్డుల్లో 13 స్థానాలు టిఆర్ఎస్ గెలుచుకొని నలుగురు ఇండిపెండెంట్ క్యాండిడేట్స్ గెలవడం ఆశ్చర్యానికి గురి చేసింది. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ 16 వాళ్ల కాగా 9 టిఆర్ఎస్ నెగ్గగా కేవలం ఏడు స్థానాలకే కాంగ్రెస్ పార్టీ గెలిచింది. అదే తరహాలో వర్ధన్నపేట నియోజవర్గం మున్సిపల్ లో 12స్థానాలు కాగా బిఆర్స్ ఆరు స్థానాలు కాంగ్రెస్ ఐదు స్థానాలు ఇండిపెండెంట్ ఒక స్థానం గెలుచుకున్నారు. ఇకపోతే మహబూబాబాద్ లో 16 వార్డులు కాగా 8 కాంగ్రెస్ 8 బి ఆర్ ఎస్ పోటాపోటీగా తెలవడి హంగుకు అవకాశం ఇచ్చారు. కేసముద్రం 16 స్థానాలు



2 లో..



మొత్తం వార్డులు 20

12 వార్డులు హస్తగతం

బి ఆర్ ఎస్ 5 వార్డుల్లో పాగా..

బోణీ కొట్టిన బిజెపి..

స్వతంత్ర అభ్యర్థులు 2 వార్డులు కైవసం

ములుగు చైర్మన్ పీఠంపై అంతర్గత పోటీ

2 లో..

## మున్సిపాలిటీ ఎన్నికల్లో హస్తం హవా..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త

మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహించిన ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది. మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాట నుండి అభ్యర్థుల ఎంపిక, నామినేషన్ల పర్వం నుండి ఓటు బ్యాంకు ను ఒడిసిపట్టడంలో హస్తం నేతలదే హవాసాగింది. పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మూడు రౌండ్లుగా కొనసాగి పూర్తయింది. ఈ మున్సిపల్ ఎన్నికలలో నల్లెల కుమారస్వామి కుటుంబాన్ని ప్రజలు ఆదరించారు. నల్లెల



16 లో..

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

-మానుకోటలో ఏ పార్టీకి దక్కని మ్యాజిక్ ఫిగర్

-కీలకంగా మారిన స్వతంత్ర అభ్యర్థులు

-స్వతంత్రులు ఎవరికి మద్దతు ఇస్తే వారిదే చైర్మన్ పీఠం

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ శుక్రవారం ముగిసింది. ఏ పార్టీకి సరైన మెజార్టీ రాకపోవడంతో మానుకోట మున్సిపాలిటిలో హంగ్ ఏర్పడింది.

## ఉమ్మడి వరంగల్ లో కాంగ్రెస్ హవా..

### మొదటి పేజీ తరువాయి..

గాను ఎనిమిది కాంగ్రెస్ ఎనిమిది బి ఆర్ ఎస్ గెలుచుకుంది. నర్సంపేట మున్సిపాలిటీలో 31 స్థానాలు గాను కాంగ్రెస్ 21 స్థానాలు అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. అక్కడ టిఆర్ఎస్ ప్రభావం అంత చూపలేదు కేవలం ఏడు స్థానాలకు పరిమితమైంది. అదే మాదిరిగా బిజెపి 1 ఇండిపెండెంట్ 1 సిపిఎం ఒకటి స్థానాలతో సరిపుచ్చుకున్నారు. భూపాల్ పల్లి మున్సిపాలిటీ గాను 30 వార్డులకు కాంగ్రెస్ 16 స్థానాలు కవచనం చేసుకోగా టిఆర్ఎస్ పదికి పరిమితమైంది. రెండు బిజెపి ఒకటి ఇండిపెండెంట్ ఒకటి సిపిఐ స్థానాల్లో గెలుచుకున్నారు. ఘన్పూర్ మున్సిపాలిటీలో 18 స్థానాలు గాను 13 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకొని ఐదు స్థానాలతో టీఆర్ఎస్ సరిపుచ్చుకుంది. ములుగు జిల్లా కేంద్రం ములుగు మున్సిపాలిటీ 20 స్థానాలు గాను కాంగ్రెస్ 12 స్థానాలు కైవాసం చేసుకోగా ఐదు స్థానాలు టిఆర్ఎస్ ఒక స్థానం బిజెపి రెండు స్థానాలు ఇండిపెండెంట్ లు గెలిచారు. మరిపెడ మున్సిపాలిటీలో 15 స్థానాలు గాను కాంగ్రెస్ తోమి స్థానాలు టిఆర్ఎస్ ఐదు స్థానాలు ఇండిపెండెంట్ 1 గెలుచుకొని కాంగ్రెస్కు పట్టం కట్టారు. డోర్నకల్ మున్సిపాలిటీలో 15 స్థానాలు గాను కాంగ్రెస్ 11 స్థానాలు టిఆర్ఎస్ నాలుగు స్థానాలు గెలుచుకొని కాంగ్రెస్కు చైర్మన్ పదవికి పచ్చ జెండా ఉపారు. మొత్తానికి 13 6 స్థానాలు కాంగ్రెస్ గెలుపొందగా 86 స్థానాల్లో టిఆర్ఎస్ గెలిచి రెండవ స్థానంలో ఉంది బిజెపి కేవలం ఏడు స్థానాలు ఇండిపెండెంట్లు పది స్థానాలు సిపిఐ 2 సిపిఎం ఒకటి స్థానాలతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో శుక్రవారం సాయంత్రం వరకు మున్సిపాలిటీ ఎన్నికలకు శుభం పలికారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ మున్సిపాలిటీ ఎన్నికలు టిఆర్ఎస్ పార్టీకి కొంత ఊరటానిచ్చిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మున్సిపాలిటీ కేంద్రాలు దాదాపు పట్టణ ప్రాంతాల అయినప్పటికీ బిజెపి తన మార్కులు చూపలేదని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుంది. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ పోటాపోటీగా ప్రయత్నాలు చేసి కాంగ్రెస్కు కొంత టెన్షన్ వాతావరణ నెలకొల్పినట్టు విశ్లేషకులు అంటున్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో హస్తం హవా..

### మొదటి పేజీ తరువాయి..



కుమారస్వామి కాంగ్రెస్ పార్టీకి చేసిన విశేషమైన సేవలకు గుర్తుగా నల్లెల స్వాతికి ప్రజలు పట్టం కట్టారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజాక్షేత్రంలో కనపడని బడా నేతలకి ఎన్నికల్లో ప్రజల నుంచి తిరస్కారం తప్పలేదు. ఓట్ల కోసం ఈ నేతలు ఎన్ని ఎత్తులు వేసిన ఆ వార్డుల ప్రజల ఆదరణ దక్కలేదు. బిజెపి 20 వార్డులలో పోటీ చేసిన 20వ వార్డు నుండి కొత్త సురేందర్ గెలుపొంది బిజెపి పార్టీ నుండి బోణీ కొట్టాడు. బిఆర్ఎస్ పార్టీ ఐదు వార్డులలో గెలుపొంది జిల్లా కేంద్రంలో తన ఉనికిని చాటుకుంది. స్వతంత్ర అభ్యర్థులు రెండు వార్డుల్లో గెలుపొందారు.

**గెలుపొందిన అభ్యర్థుల వివరాలు..**

1వ వార్డు - ఆలోతు పద్మ (కాంగ్రెస్), 2వ వార్డు - కోయిల లక్ష్మి (బీఆర్ఎస్), 3వ వార్డు - యాసం వసంత (కాంగ్రెస్), 4వ వార్డు - గుంటోజు పావని (కాంగ్రెస్), 5వ వార్డు - గుగ్గిళ్ళ దివ్య (కాంగ్రెస్), 6వ వార్డు - చింతనిప్పుల చంద్రకళ (కాంగ్రెస్), 7వ వార్డు - బైకాని సునీత (బీఆర్ఎస్), 8వ వార్డు - నల్లెల స్వాతి (కాంగ్రెస్), 9వ వార్డు - గంధ్రకోట వాణి (స్వతంత్ర), 10వ వార్డు - గజ్జల సుస్మిత (కాంగ్రెస్), 11వ వార్డు - కె.శెట్టి నవీన్ కుమార్ (కాంగ్రెస్), 12వ వార్డు - పోరిక రాజునాయక్ (స్వతంత్ర), 13వ వార్డు - చిలువేరు సాంబయ్య (కాంగ్రెస్), 14వ వార్డు - ఆసియా సాజిద్ (కాంగ్రెస్), 15వ వార్డు - రేసోజు పద్మ (బీఆర్ఎస్), 16వ వార్డు - మహమ్మద్ కుతుబుద్దీన్ (కాంగ్రెస్), 17వ వార్డు - గోనెల భరత్ (బీఆర్ఎస్), 18వ వార్డు - బైకానిక్ అనుష (బీఆర్ఎస్), 19వ వార్డు - పొడాల ఓం ప్రకాష్ (కాంగ్రెస్), 20వ వార్డు - కొత్త సురేందర్ (బీజేపీ)

ఈ ఫలితాలతో ములుగు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ లభించింది. దీంతో చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లడం ఖాయమైంది.

**చైర్మన్ పీఠంపై అంతర్గత పోటీ.....**

ములుగు మున్సిపాలిటీ చైర్మన్ పదవి బీసీ మహిళకు కేటాయించబడింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన అభ్యర్థుల్లో ముగ్గురు చైర్మన్ పదవికి పోటీలో ఉన్నారు. 4వ వార్డు నుంచి గెలిచిన గుంటోజు పావని, 8వ వార్డు నుంచి గెలిచిన నల్లెల స్వాతి, 6వ వార్డు నుంచి గెలిచిన చింతనిప్పుల చంద్రకళ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. చైర్మన్ ఎంపికపై కాంగ్రెస్ అధిష్టానం తుది నిర్ణయం తీసుకోనుంది. పార్టీ నిర్ణయం ఎలా ఉంటుందన్నదానిపై మున్సిపల్ రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ విజయంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని విజేతలు తెలిపారు.

## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం



జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాక్షస క్రీడలో మునిపుంగవుడే రారాజు

అశ్వారావుపేట/ప్రభాతవార్త

ఇప్పుడా అప్పుడా., కనిష్ఠంగా నాల్గు దశాబ్దాల కాలంగా రాజకీయాల్లో వేరొకరి విజయాలకోసం మాత్రమే., చమటోడ్చి వారిని అందలమెక్కిస్తూ.., "కింగ్‌మేకర్" గా సార్ధక నామధేయం మూటగట్టుకున్న జూపల్లి రమేష్ ఇన్నాళ్ళకు ప్రత్యక్ష ఎన్నికల్లో విజయ కేతనం ఎగురేశారు. ఇదివరలో వార్డు సభ్యులుగా పనిచేసినప్పటికీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి అనేది ఎలాగూ ప్రతిష్ఠాత్మకమే. మొన్న 11 వతేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఆయన కుటుంబానికి పట్టం కట్టారు. ఆయనకూ ఆయనతోపాటు వారి శ్రీమతి శశికళకూ గౌరవప్ర దమైన మెజారిటీ అందించి ప్రజా పాలనకు అశీర్వ దించారు. ఈ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 22 వార్డులుండగా., ఏకంగా 17 ని కాంగ్రెస్ ప్యానల్ గెలింపించుకుని సత్తా చాటింది. ఒక్క జూపల్లి రమేష్‌ని ఓడించడానికి సర్వ శక్తులూ ఒడ్డిన ప్రత్య ర్థులకు చివరికి భంగపాటు తప్పింది కాదు. పురాణాల్లో చదివామెప్పుడో. రుషులు యజ్ఞాలు చేస్తుంటే వాటిని పాడుచేసేందుకు రాక్షసులు రక్తమాంసాలు పోసేవారని. చివరికి ధర్మమే నిలబడిందని అవే పురాణాలు గొంతెత్తి ఘోషించిన విషయం తెలియంది కాదు. తాజా ఎన్నికను అంత తీవ్ర సంఘటనలతో పోల్చడం బహుశా సముచితం కాకపోవచ్చు. ఎందుకంటే రాజకీయవ న్నాకా., ఎన్నికలన్నాకా., ప్రత్యర్థుల మధ్యన ఎత్తులూ పై ఎత్తులూ సర్వసాధారణం. అయితే అసహజ పద్ధతుల్లో ఎదుటివారి ప్రయోజనాలు దెబ్బతీయాలని చూసినప్పుడు మాత్రం ఆ అసహజత్వాన్ని ప్రకృతి అంగీకరించదు. ఇక్కడదే జరిగింది. జూపల్లి విజయాన్ని నిలువరించ లేకపోయారు. ప్రజాబలం ముందు కుట్రలూ కుతంత్రాలూ తోకముడిచాయి. ఒకే గొడుగుకింద ఉన్న వ్యక్తులు వెన్నంటే ఉంటూ వెన్నుపోటు పొడిచేందుకు తంటాలు పడ్డా పాపం వారి ఆశలు ఆవిరయ్యాయి.

**ఛైర్‌పర్సన్‌గా శశికళ**

అశ్వారావుపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ "ఓసి మహిళ" కు రిజర్వ్ కావడంతో., ఇటు కాంగ్రెస్ అటు బిఆర్ఎస్ పార్టీలు రెండూ వారి వారి అబ్యర్థినులను బరిలో నిలిపాయి. జూపల్లి రమేష్ సతీమణి శశికళని 6 వార్డులో కాంగ్రెస్., మాజీ ఎంపిపి కాసాని వెంకటేశ్వరరావు కోడలైన నాగశేషపద్మ ని 8 వార్డులో బిఆర్ఎస్ నిలబెట్టగా., ప్రస్తుతం కాంగ్రెస్ ప్యానల్ రావడంతో ఇక జూపల్లి శశికళ ఎన్నిక లాంఛనమే కావచ్చు. 16 వతేదీ ఛైర్మెన్ వైస్ ఛైర్మెన్ ల ఎన్నిక అధికారికంగా ఉంటుంది. అదేరోజు పదవీ ప్రమాణ స్వీకారం. తిరుగులేని మెజారిటీ సాధించడంతో కాంగ్రెస్ పని తేలికయింది.

**ఎంఎల్ఎ కష్టం ఫలించింది**

నామినేషన్ల ఘట్టం ముగిసిన మరు క్షణం నుంచీ అశ్వారావుపేట మున్ని పాలిటీ లో కాంగ్రెస్ జెండాని రెపరెప లాడించేందుకు ఎంఎల్ఎ జారె ఆదినారాయణ పడిన కష్టం వృధా కాలేదు. ఉదయం 5 గంటల నుంచీ రాత్రి 11 గంటల దాకా ప్రతీ వార్డు లోని ప్రతీ కుటుంబాన్నీ స్వయంగా కలిసి., తాను ఏవిధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నారో ప్రతీ సామాన్యుడికీ అర్థమయ్యేలా ఒప్పించ గలిగారు. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలో కనీసం నివసించడానికి ఇళ్ళు లేని ప్రతీ పేదకూ పార్టీల కతీతంగా న్యాయం చేస్తానని అందుకోసం 4వేల కుటుంబాలకు బహుళ అంతస్థు భవనాల నిర్మాణం జరుగుతుందని వివరించారు. ప్రతీ వార్డులో మురుగునీటి పారుదలకు పెద్దపీట వేస్తామని చెబుతూ అందుకు తగిన సాంకేతిక అంచనాలను సయితం ప్రజలకు అర్థమయ్యేలా చెప్పడంలో ఆయన ఖచ్చితంగా విజయం సాధించారు. దీనికితోడు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు పేద మధ్య తరగతి విద్యార్థినీ విద్యార్థుల్లో కొత్త ఆశలు రేకెత్తించింది. పార్టీలకతీతంగా ఆయన సాగించిన ప్రచారం మాత్రం ఆదినారాయణ ప్రత్యేకతని చాటిచెప్పింది. ప్రతీవార్డులో 60 ఇళ్ళకు నలుగురు సమర్థులైన కార్యకర్తలను నియమించి వారిద్వారా తమ భవిష్యత్ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో ఆయన సఫరులయ్యారు.

**ప్రజలే జూపల్లి బలం**

ఈ ఎన్నిక అనేక సరికొత్త కోణాలను ఆవిష్కరించింది. మరెన్నో మెళకువలను భవిష్యత్ ఎన్నికల వ్యూహాలకు పోగేసి పెట్టింది. ఈరోజు జూపల్లి రమేష్ విజయం సాధించారంటే ఇది ఏదో గాలికి వచ్చి అంటుకున్న అదృష్టం కాదు. నాలుగుదశాబ్దాలుగా ప్రజల్లో ఉండి ఆయన సాగించిన సేవకు ప్రతిఫలం మాత్రమే. ముఖ్యంగా ఆయన సంపాదించుకున్న యువ సైన్యం నేడు ప్రాణాలొడ్డి పనిచేసింది. గడచిన పదిరోజులుగా వార్డుల వారీగా ఈ యువశక్తి ఎంతగా శ్రమించిందో చెప్పడానికి మాటలు చాలవు. అన్నిరకాలుగా దన్నుగా నిలబడ్డారు. వీరేకాకుండా ఇతరత్రా అనేక వర్గాల వయసుల వారంతా మనస్ఫూర్తిగా జూపల్లి ఛైర్మెన్ కావాలని ఆశించి పనిచేశారు. ప్రత్యర్థి పార్టీలకు ఈ పోల్‌మేనేజ్‌మెంట్ సరిగా లేకపోవడం పెద్ద దెబ్బే అని చెప్పాలి.

# వైభవంగా ప్రారంభమైన సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :** ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటిగా పేరొందిన జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ అత్యంత మహిమాన్వితమైన సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ పురాతన బావివద్ద గంగాపూజ, స్వామివారికి అభిషేకంతో ఉత్సవాలు మొదలయ్యాయి.





మహాశివరాత్రి నేపథ్యంలో శతరుద్రాభిషేకం, మంగళహారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాగత తోరణాలు, ఆలయగోపురం, కొండపైన విరజిమ్మే విద్యుత్ దీపాలంకరణ కాంతుల మధ్య సిద్దుల గుట్ట ఆలయం శోభాయమానంగా మారింది. హర హర శంభో శంకర హర్ష ధ్వనాలతో మార్మోగుతోంది.

**– మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు..:** స్వయంభూ సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేక మొక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు పాత పాలక మండలి పదవీ బాధ్యతలు లేకున్నా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం గంగపూజ రిత్వికరణం, ఆవాహన దేవత పూజలు, పంచామృత శత రుద్రాభిషేకం, మంగళ హారతి మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు జరిగాయి. శనివారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, బిల్వార్చన, మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, రుద్ర హోమం, శత రుద్రాభిషేకం,మంగళహారతి,



మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు జరగనున్నాయి.15న ఆదివారం మహాశివరాత్రి ప్రాంత కాలం మహన్యాస రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకం దిష్టి కుంభం భద్రకాళి వీరభద్రస్వామి ఆహ్వానం, బియ్యం సుంకు, శివకళ్యాణం. లింగోద్భవపూజ అగ్నిగుండం ప్ర జ్వలన చేయడుతారు. 16న సోమవారం అష్టదిక్పాలక పూజ, బలిహరణ, అగ్నిపూజ, అగ్నిగుండ ప్రవేశం, గెలుపు ఆశీర్వాదం పూజలు జరగనున్నాయి.

**– బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు**



**ఏర్పాట్లు..:** శివరాత్రి బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేస్తున్న భక్తులకు క్యూ పద్ధతిన శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నేరుగా దర్శనం చేసుకోవడానికి వీలుగా పోలీసులు భారీబందోబస్తును ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆరోగ్యశిబిరాలను ఏర్పాటు చేసినట్లు మండల వైద్యాధికారులు తెలిపారు. ఇక విద్యుత్, తాగునీరు, ప్రత్యేక గదులు స్నానపు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి చింతం వంశీ తెలిపారు.

## ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సెలబ్రేషన్స్

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :** రఘునాథపల్లి మండలం వెల్ది ఆదర్శ పాఠశాలలో ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ కవయిత్రి సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని "ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే" కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇంగ్లీష్ విభాగాధిపతి గణేష్ కందగట్ల మార్గదర్శకత్వంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకోసం ఉపన్యాస, వ్యాసరచన, కవితారచన పోస్టర్ మేకింగ్ వంటి పోటీలు నిర్వహించగా విద్యార్థులు విశేష ఉత్సాహంతో పాల్గొన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొలకుర్తి శ్రీధర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ స్థాయిలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలంటే ఇంగ్లీష్ భాషపై పట్టు అత్యవసరమని, విద్యార్థులు భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు బిదర్కోట సురేఖ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్పైసెస్ పంటల సాగుతో రైతులకు అధిక లాభాలు

దుగ్గొండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

స్పైసెస్ పంటల సాగుతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చునని స్పైసెస్ బోర్డ్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోతిష్ అన్నారు. శుక్రవారం గిర్నిబావి గ్రామపంచాయతీ కార్యాలయంలో గిర్నిబావి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్‌పీసీఎల్) ఆధ్వర్యంలో స్పైసెస్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో మార్కెట్ లింకేజీలపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వేరులు డీపీఎం వరలక్ష్మి, ఏపీఎం అధికారులు, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ పి. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పెండ్యాల లలిత, వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల కర్ణాకర్, కార్యదర్శి సిరిపెల్లి గిరిబాబు, బోర్డు సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సమావేశంలో మిర్చి, పసుపు పంటల ఉత్పత్తి, నాణ్యత ప్రమాణాలు, గ్రేడింగ్, ప్యాకేజింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు, దేశీయఅంతర్జాతీయ మార్కెట్ అవకాశాలపై సమగ్రంగా చర్చించారు.

స్పైసెస్ బోర్డ్ ద్వారా రైతులకు లభించే నమోదు సదుపాయాలు, సబ్సిడీలు, శిక్షణ కార్యక్రమాలు, ఎగుమతి ప్రోత్సాహక పథకాల



గురించి అధికారులు వివరించారు. రైతులు ఎఫ్‌పీసీఎల్ ద్వారా సమూహంగా ఉత్పత్తి చేసి, నేరుగా కొనుగోలుదారులతో అనుసంధానం కావడం ద్వారా మెరుగైన ధరలు పొందవచ్చని సూచించారు.

హార్టికల్చర్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఆధునిక సాగు పద్ధతులు, పంటల సంరక్షణ, పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్ పై పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.గ్రామ సర్పంచ్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంపొందించేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఎఫ్‌పీసీఎల్ ప్రతినిధులు రైతుల సమగ్ర అభివృద్ధి కోసం మార్కెట్ లింకేజీలను బలోపేతం చేస్తామని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## చెరువులో పడి యువకుడు మృతి

గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గాజులగట్టు గ్రామాల్లో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గాజులగట్టు గ్రామానికి చెందిన కంచ సునీల్ (31) తనకు చెందిన గొర్రెలను మేతకై గ్రామ శివారులోని ఊరకుంట చెరువు వద్దకు తోలుకొని వెళ్లాడు. గొర్రెలు చెరువులో నీళ్లు తాగుతున్న సమయంలో వాటిని బయటకు తీసుకురావడానికి సునీల్ చెరువులోకి దిగిన క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. ఈ విషయం గమనించిన గ్రామస్తులు అక్కడికి చేరుకొని చెరువులోకి దిగి అతనిని బయటకు తీసారు. కాగా అతడు అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుని భార్య కంచ ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## సరోజినీ నాయుడు జీవితం నేటితరానికి స్ఫూర్తి



**కొడకండ్ల, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :** భారత స్వాతంత్ర్యోద్యమ నాయకురాలు సరోజినీ నాయుడు జీవితం నేటి తరానికి స్ఫూర్తి అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆమె జయంతి సందర్భంగా కొడకండ్ల మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇంగ్లీషు డే కార్యక్రమంను హెచ్ఎం గ్రేస్ కేజీయారాణి అధ్యక్షతన ఏర్పాటు చేయగా సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరోజినీ నాయుడు కవిగా రచయితగా ప్రజలను చైతన్యం చేసి బానిస విముక్తి కోసం పాటుపడ్డారనీ ఆమె తెలంగాణ ప్రాంతంలో జన్మించడం మనకు గర్వకారణమన్నారు. సరోజినీ నాయుడు మహాత్మాగాంధీ ప్రేరణతో భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొని ఎంతో ధైర్యంగా బానిస సంకెళ్ళ విముక్తికి కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాలలో ఇంగ్లీష్ డే సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన , డాన్స్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మెన్ లలిత, స్వప్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :** బచ్చన్నపేట మండలం పడమటి కేశవపూర్ పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వయంపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థి మనీకాంత్ కలెక్టర్‌గా, వర్షిని డీఈఓగా, శ్రుతి ఎంఈఓగా, ఎండీ సమీర ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించి సమర్థవంతంగా నిర్వర్తించారు. విద్యార్థులు తాము స్వీకరించిన బాధ్యతలను ఎంతో క్రమశిక్షణతో, నిబద్ధతతో నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జాటోతు విజయ, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థి ఉపాధ్యాయులను అభినందించారు. వారికి బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాటారం వార్త

# కాళేశ్వరంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు ముమ్మరం

**గోదావరి ఘాట్ల వద్ద పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ**

**భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు చేపట్టిన గ్రామ పంచాయతీ**

**స్వయంగా రంగంలోకి దిగిన సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సుధీర్ కుమార్**

మహాదేవపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో మహాశివరాత్రి 2026 జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కాళేశ్వరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. జాతర సమయంలో భక్తులు అధిక సంఖ్యలో గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించే అవకాశం ఉన్నందున, గోదావరి మెయిన్ ఘాట్ వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ పారిశుద్ధ్య పనులను సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, ఎంపీఓ మరియు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ..జాతరకు వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే తమ ప్రాధాన్యత అని తెలిపారు. ఘాట్ల వద్ద చెత్తాచెదారాన్ని తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పారిశుద్ధ్య పనులను పంచాయతీ సిబ్బందితో వేగవంతం చేశారు. స్నానఘట్టాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పంచాయతీ పాలకవర్గం మరియు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, జాతరను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. భక్తులు కూడా పారిశుద్ధ్య నియమాలను పాటిస్తూ, క్షేత్ర పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

## ఓటు వేయడానికి వచ్చి వెళ్తూ యువకుడు అదృశ్యం

**ఆందోళనలో కుటుంబ సభ్యులు**

మహాదేవపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఓటు వేయడానికి స్వగ్రామానికి వచ్చిన ఓ యువకుడు తిరిగి వెళ్తూ అదృశ్యమైన ఘటన మహాదేవపూర్ మండల పరిధిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలను మహాదేవపూర్ ఎస్.ఐ. కె. పవన్ కుమార్ వెల్లడించారు. మండలంలోని ఎనుకపల్లి గ్రామానికి చెందిన సల్పాల రామకృష్ణ (26), యాదవ కులానికి చెందిన యువకుడు. ఇతడు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. గత ఏడాది (2025) డిసెంబర్ 17వ తేదీన జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి రామకృష్ణ హైదరాబాద్ నుండి స్వగ్రామమైన ఎనుకపల్లికి వచ్చాడు. ఓటు వేసిన అనంతరం అదే రోజు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరాడు. అయితే, గ్రామం నుండి వెళ్ళినప్పటి నుండి రామకృష్ణ తన కుటుంబ సభ్యులతో ఎటువంటి సంప్రదింపులు జరపలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు అతడి ఫోన్‌కు ఎన్నిసార్లు ప్రయత్నించినా స్పందన లభించలేదు. హైదరాబాద్‌లో మరియు బంధుమిత్రుల వద్ద గాలించినా నేటికీ రామకృష్ణ ఆచూకీ లభ్యం కాలేదు. తమ్ముడు కనిపించకుండా పోవడంతో రామకృష్ణ అన్న రమేష్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. పవన్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.

## పేదలకు అండగా తపాలా ప్రమాణాల బీమా

**చిద్నేపల్లి గ్రామస్తుడి మరణానికి కుటుంబానికి రూ. 2 లక్షల బీమా మంజూరు**

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

కాటారం మండలం చిద్నేపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి బాపు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారు చిద్నేపల్లి పోస్టాఫీసులో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా పాలసీ (సంవత్సరానికి రూ.436 ప్రీమియం) తీసుకోవడంతో, బీమా కింద వారి కుటుంబానికి రూ.2 లక్షలు మంజూరు కావడం జరిగింది. రేగులగూడెంలో చెక్కులు అందజేస్తు, దీనికి సంబంధించిన చెక్కులను బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు తపాలా సిబ్బంది రేగులగూడెం గ్రామంలో అందజేశారు.

**ప్రతి అర్హ కుటుంబ సభ్యుడు బీమా చేయాలి..**
**పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తొర్తి రాజేష్**

ఈ సందర్భంగా పెద్దపల్లి పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తొర్తి రాజేష్ మాట్లాడుతూ..ప్రతి కుటుంబంలో అర్హత కలిగిన (18 నుంచి 50 సంవత్సరాల మధ్య) ప్రతి ఒక్కరూ ఈ బీమా చేసుకోవాలని సూచించారు. మరణాన్ని ఎదుర్కొన్న కుటుంబాలకు ఇది గొప్ప ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. కీలక సిబ్బందిని అభినందించారు. అలాగే, ఈ బీమా పాలసినీ వివరించి చేసిన బీపీఎం చీర్ల సంధ్య, ఏబీఎం కోరకొప్పుల మహేష్‌లను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ బీపీఎంలు కుడుదుల కిస్టయ్య, మల్లయ్య, హరీష్, జానీ, అఖిల పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు రక్షణ కవచం

**మహదేవపూర్ ఎస్సై కె. పవన్ కుమార్**

మహదేవపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు మరియు నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు రక్షణ కవచంలా పనిచేస్తాయని మహదేవపూర్ ఎస్సై కె. పవన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మహదేవపూర్ మండలం సూరారం గ్రామంలో గ్రామస్తులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారానే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. గ్రామంలో జరిగే చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు మరియు అనుమానాస్పద వ్యక్తుల కదలికలను సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు కనిపెట్టవచ్చని, ఇది పోలీసుల విచారణకు ఎంతో దోహదపడుతుందని వివరించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, దేవాలయాలు మరియు ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువత సమన్వయంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి పోలీసు శాఖకు సహకారం అందించాలన్నారు. నేరరహిత సమాజం దిశగా సూరారం గ్రామ ప్రజలు అడుగులు వేయాలని, గ్రామ భద్రత కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంటూరు పల్లి లో ఉచిత పశువైద్య శిబిరం

చిట్యాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో జిల్లా పశు గణనాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స అందించడం జరిగిందని పశు వైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి వెంకన్న తెలిపారు. శిబిరానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గుంటిపల్లి నాగమల్లేశ్వర్ రావు, ఉప సర్పంచ్ ముద్దన నాగరాజు లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. పశు వైద్య శిబిరంలో 52 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అసిస్టెంట్ డైరెక్టర్ జి వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్నుపాలు తాగించడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు, 24 గంటల లోపు దూడకు టిటి ఇంజక్షన్ వేయించాలని, దీనివలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రతి రైతు పశుగ్రాసం కోసం కొత్త స్థలాన్ని కేటాయించి పచ్చి గడ్డిని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చల్లగారిగ పశు వైద్యాధికారి అప్పని అజయ్, గోపాలమిత్ర సూపర్ వైజర్ ప్రకాష్ రెడ్డి, ఎల్ ఎ సి దివ్య, సిబ్బంది సుజాత, కర్ణాకర్, గోపాల మిత్రులు లక్ష్మణ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు బోధించడం అదృష్టం

**ఆర్ సి ఓ టి.హరి సింగ్ బాలుర కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుక**

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



గిరిజన గురుకుల బాలుర కళాశాల కాటారంలో ఘనంగా వీడ్కోలు వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల స్వీయ క్రమశిక్షణ, అభివృద్ధి, దేశ ప్రగతిపై దృష్టి సారించారు. ఈ సందర్భంగాఆర్‌సిఓ టి. హరిసింగ్ మాట్లాడుతూ..గిరిజన విద్యార్థులకు చదువు చెప్పడం తన అదృష్టమని, వారి అభివృద్ధి దేశ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ములుగు డిసిఓ శ్రీనివాసరెడ్డి, గిరిజన సంస్థలో చదివి ఉన్నత స్థాయికి చేరి తన పాఠశాలకు రూ.1.30 కోట్లు విరాళం ఇచ్చిన విద్యార్థి గొప్ప మనసును చాటుకున్నాడని, ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రస్తావించారు. ప్రిన్సిపల్ ఆసనాడ మాధవి మాట్లాడుతూ.. స్వీయ క్రమశిక్షణ విద్యార్థుల అభ్యున్నతికి మేలు చేస్తుందని, బోర్డు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధ్యమని, విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ అనివార్యమని తెలిపారు. కాటారం ఎంఐఓ మాట్లాడుతూ..గురుకుల విద్య అత్యున్నతంగా ఉంటుందని ప్రత్యక్షంగా చూసి వారి ఆదరాభిమానాలు మరువలేనివని కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలువిద్యార్థులు ఉపన్యాసాలు, నాటికలు, మిమిక్రీ, పాటలు, నృత్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల ప్రిన్సిపల్ ఆసనాడ మాధవి, గర్ల్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఎన్ నాగలక్ష్మి ్మ, వైస్ ప్రిన్సిపల్ ఎం. వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ బలరాములు, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, అధ్యాపకులు వేల్పుల సంపత్, నాగమణి, గోపాలకృష్ణ, స్వప్న, సంతోష్, కృష్ణమాచారి, ఉపాధ్యాయులు రాజయ్య, నరేష్, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్, శ్రావణకుమార్, నరసింహ, రాజు, హరిపుషన్, నీలిమ, పద్మ, పీడి. మహేందర్, పీఇటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, బోధనేతర సిబ్బంది గట్టు రవీందర్, అల్లం మల్లయ్య, పెండ్యాల సత్యనారాయణ, మధు, శ్రీనివాస్, స్వామి నాయక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

నల్లబెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మాజీ వార్డు సభ్యురాలు ఈశ్వరమ్మ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో (సారం నాగరాజు ) ఆ కుటుంబాన్ని గ్రామ పార్టీ టిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం పరామర్శించారు అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలు కుటుంబానికి మండల మాజీ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి సహకారంతో బిఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేసినట్లు యూత్ అధ్యక్షుడు మొట్టె. గణేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీరాముల జగన్ కోశాధికారి శనిగరం ప్రతి ముఖ్య నాయకులు దయాకర్ పెనుమాండ్ల సురేష్ మామిడి రజనీకాంత్ శనిగరం తిరుపతి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



నెక్కొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మండలంలోని సూరిపల్లి గ్రామ పంచాయితీలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నెక్కొండ మండల కౌన్సిలర్ బరిగెల మహేష్ ఆధ్వర్యంలో నెక్కొండ యూనియన్ బ్యాంకు బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రదీప్ అధ్యక్షతన నిర్వహించారు.ఈకార్యక్రమంలో కవర్ వారు మాట్లాడుతూ బ్యాంకు ఖాతా యొక్క ప్రాముఖ్యత కేవైసి అప్‌డేట్ యొక్క ప్రాముఖ్యత, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి ప్రభుత్వ పథకాల గురించి వివరణ, సైబర్ నేరాల నుండి జాగ్రత్త వహించడం, 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయడం గురించి అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా నెక్కొండ మండల ఎంపీడీఓ లావణ్య హాజరై మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత పై అందరూ అవగాహనా కలిగి ఉండాలని, సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండి సైబర్ నేరగాల్ల బారిన పడినచో వెంటనే సైబర్ హెల్ప్లైన్ నెంబర్ 1930 దయల్ చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గడ్డం రజితసురేష్, గ్రామ కార్యదర్శి రవళి, యూనియన్ బ్యాంకు బీసీ శ్రీనివాస్, వార్డు మెంబర్స్, మహిళా సంఘాలు, ఆశ వర్కర్స్ మరియు గ్రామ పెద్దలు, మహిళా పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి చెక్కు అందజేత

నెక్కొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త




మండలంలోని దీక్షకుంట గ్రామంలో కొద్ది రోజుల క్రితం విష జ్వరంతో మరణించినటువంటి అనంతగిరి రాణి నెక్కొండ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి కేంద్ర ప్రభుత్వ పథకం రిజిస్టర్ చేసుకొని ఉన్నారు. అనంతగిరి రాణి గారి నామినీ అయినటువంటి అనంతగిరి బిక్షపతికి 2 లక్షల రూపాయలు ఖాతాలో జమ చేశారు. దీనికి బిక్షపతి హర్షం వ్యక్తం చేస్తూ ఈ యొక్క ఆర్థిక భరోసాని వారి పిల్లల చదువులకు ఉపయోగించుకుంటామని ఈ సందర్భంగా నెక్కొండ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఐలయ్యకి, నెక్కొండ మండల సీఎఫ్ఎల్ కౌన్సిలర్ మహేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఐలయ్య మాట్లాతూ ఈ యొక్క కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి నెక్కొండ మండల ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఐలయ్య, ఫీల్డ్ ఆఫీసర్ రఘునందన్, కౌన్సిలర్ బరిగెల మహేష్, సీఏ ఏకంబరం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నల్లబెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజుకు ఉన్న ప్రత్యేకత గురించి విద్యార్థినులకు వివరిస్తూ ఉపాధ్యాయులు అంటే సమ సమాజంలో వారు విద్యార్థినులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో చాలా ప్రముఖ పాత్రను పోషిస్తారన్నారు. మీరు కూడా మీ భవిష్యత్తులో వచ్చే ఉడుదుడుకులను ఎదుర్కొని సమాజంలో మంచి పేరు తీసుకురావాలన్నారు. అంతేకాకుండా అన్ని సబ్జెక్టుల వారిగా విద్యార్థినిలు టీచర్ లెర్నింగ్ మెటీరియల్స్ తో పాటుగా ఉపాధ్యాయులు ఏ రకంగా నైతే రోజువారిగా బోధిస్తున్నారో ఆ రకంగా చక్కటి ప్రతిభను కనబరిచారు. వీరికి బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. చక్కటి టీచింగ్ చేసిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ ద్వితీయ బహుమతులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల చేతులమీదుగా అందించారు. హెచ్‌ఎంగా బాధ్యతలు తీసుకున్న హారిక, కలెక్టర్గా నటించిన తిరుమల, ప్రాజెక్ట్ అధికారిగా నటించిన కుమారి డి అంకిత, డిటిడివోగా నటించిన దివ్య, మిగిలిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పోస్టుల్లో విద్యార్థినులు చక్కటి ప్రతిభను కనబరిచారు. న్యాయ నిర్ణయతలకు రామయ్య, వి.రమాదేవి,పద్మ, హాట్టి, జుములాల్ పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా 25వ వార్డులో పోటీ చేస్తున్న పెండెం లక్ష్మీరామానంద్ భారీ మెజారిటీతో గెలుపొందాలని శ్రీసమ్మక్క- సారలమ్మలను నర్సంపేట కాంగ్రెస్ నాయకులు బంగారం సమర్పించి దర్శించుకున్నారు. దర్శించుకున్న వారిలో పంబి వంశీ, చిప్ప నాగ, నాడెం ప్రదీప్, బొంత రంజిత్, విరప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## మోజార్టీలో నెంబర్ I స్థానం దక్కించుకున్న కోదాడ మున్సిపాలిటీ.. .... 30వ వార్డులో కారింగుల ఉమా అంజన్ గౌడ్ I236 ఓట్ల మెజారిటీ.....

కోదాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

: కోదాడ మున్సిపల్ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగి శుక్రవారం ఫలితాలు వెల్ల డైనాయి. మోజార్టీలో నెంబర్ 1 స్థానం కోదాడ మున్సిపాలిటీకి దక్కింది. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కారింగుల ఉమా అంజన్ గౌడ్ 1236 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది. 30వ వార్డులో మొత్తం ఓటర్లు 1913 ఉండగా 1434 ఓట్లు పోలయ్యాయి. 12 ఓట్లు రిజెక్ట్ కాగా, నోట కు 9 ఓట్లు పడ్డాయి. సమీప బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని సైదమ్మ కు 98 ఓట్లు వచ్చాయి. దీంతో అత్యధిక మెజార్టీతో నెంబర్ వన్ మెజార్టీ వచ్చిన వార్డుగా నిలిచింది. ఈ సందర్భంగా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి కారింగుల ఉమా అంజన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన కు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు కోదాడ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కి ప్రజలు పట్టం కట్టారన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తన భర్త కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ గత పది సంవత్సరాల నుండి వార్డు ప్రజలకు చేసిన సేవకు వార్డు ప్రజలు తనకు మెజార్టీ రూపంలో కానుక ఇచ్చారని, వార్డు లోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపల్ ఎన్నికలల్లో ఇన్చార్జిలుగా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, చిలుకూరు మాజీ జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, కోదాడ మండల కాంగ్రెస్ నాయకులు, వార్డు కార్యకర్తలు, నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేశారని వారి కృషికి దక్కిన ఫలితమే ఈ విజయమని, ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

దుగ్గొండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండలంలోని గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వంద మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందుదులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తడిబట్టలు వేసుకోవద్దన్నారు. రాభోయే వేసవికాలంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.వనమాల, హెచ్ఈవో సాంబయ్య, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఏఎన్ఎం విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి వార్షికోత్సవ వేడుకలు

ఖానాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ 9వ వార్షికోత్సవ వేడుకలను మండల ప్రజలందరి సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునుండే అంజనేయస్వామి వద్ద భక్తులందరి సమక్షంలో హోమకార్యక్రమాలను పండితులు నాగరాజు, పురోహితుల సమక్షంలో వేదమంత్రాలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజా కార్యక్రమంలో విగ్రహ దాత కొనతం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ దాసరి రమేష్, కోటి, రాజు, వెంకన్న, వినయ్, రామస్వామి, అశోక్, మనోహర్‌తో పాటు ముస్కు రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



నల్లబెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో డీసీసీ బ్యాంకు మేనేజర్ యాకుబ్‌పాషా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవింగ్స్ అకౌంట్స్, కరెంట్ అకౌంట్స్ యొక్క ప్రాముఖ్యత తెలియజేయజేశారు. బ్యాంకింగ్ సేవలు ఎలా ఉపయోగించాలో తెలిపారు. పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై లాంటి ఇన్సూరెన్స్ పథకాల గురించి, డిజిటల్ పేమెంట్స్ (యూపీఐ, ఎటీఎం, నెట్ బ్యాంకింగ్) సురక్షిత వినియోగం మోసాల నుండి రక్షణ సరైన రుణాల వినియోగం, పెట్టుబడులు గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా డీసీసీ బ్యాంకు అందిస్తున్న ఐవైసీ డిపాజిట్ గురించి తెలిపారు. ఇది అన్ని బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీ 8.40 చెల్లిస్తుందని తెలియజేశారు. అనేక రకాల సేవలు డీసీసీ బ్యాంకు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ వెంకటరమణ, రవితేజ, బట్టు సాంబయ్య, బొట్ల నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వనం వీడి జనంలోకి ముయ్యాలమ్మ తల్లి

గోవిందరావుపేట ప్రభాతవార్త

సమ్మక్క తల్లి మేనకోడలైన శ్రీ ముయ్యాలమ్మ తల్లిని గురువారం ఉదయం ఐదు గంటల సమయంలో ఆదివాసి పూజారులు పసర నాగారం గ్రామానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవుని గుట్ట వెళ్లి, వనం కి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 163 వ జాతీయ రహదారి మీదుగా, కన్నాయిగూడెం వెళ్లే దారిలో, గుండ్ల వాగులో నుంచి ఊరగుంట ప్రాంతానికి సుమారుగా రాత్రి 7:00 సమయానికి అమ్మవారు వచ్చారు. గొంది వంశిస్తుల పిలుపుమేరకు, మంత్రి సీతక్క రావడంతో,సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికి ఎదురుకోలు నిర్వహించారు. మూయాలమ్మ తల్లిని జన సంద్రంలో డప్పు వాయిద్యాలు, గిరిజన నృత్యాల నడుమ గుడికి రాత్రి 10:45 నిమిషాలకు వనదేవతను గద్దెకు చేర్చారు. తల్లి రాకతో ఆగమనంతోపసర నాగారం గ్రామం మేడారం వెళ్లే రహదారి జనసంద్రంగా మారింది. అమ్మవారు రహదారి నుండి వచ్చే సమయంలో భక్తులు అమ్మవారు ముందు సంతానం కలగాలని వరం కోరుకుంటారు. ముయ్యాలమ్మ తల్లి ఆలయంలో భక్తులు కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.



## ప్రశాంతంగా ముగిసిన ములుగు కొత్త మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

### కట్టుదిట్టంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త :



ములుగు కొత్త మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బిదివాకర టి.ఎస్. తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రి కళాశాల లో ములుగు కొత్త మున్సిపాల్టీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్సును నిర్దేశిత కౌంటింగ్ హాల్స్కు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. కలెక్టర్, తోపాటు ఎన్నికల జనరల్ పరిశీలకులు గంగాధర్, అదనపు కలెక్టర్ లు మహేందర్ జి, సంపత్ రావు హాల్ ను పలుమార్లు తిరుగుతూ కౌంటింగ్ ను పరిశీలించారు. ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్ల వారీగా వచ్చిన బ్యాలెట్ పేపర్లను మొదట 25 చొప్పున కట్టలు కట్టి ఉంచారు. అనంతరం ఆయా అభ్యర్థుల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చేసినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, పటిష్ట పోలీసు బందోబస్తు నియమించినట్లు పేర్కొన్నారు. గెలుపొందిన అభ్యర్థులకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మొత్తం మూడు రౌండ్ లలో 20 వార్డుల ఫలితాలను అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ, ఆర్ డి ఓ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ రమేష్, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

మండలం లోని నర్సాపూర్ సెక్టార్ రామానుజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గుంటూరుపల్లి, రామాను జాపూర్, చెంచు కాలనీ అంగన్ వాడీ కేంద్రాల్లో ఉన్న ప్రీ స్కూల్ పిల్లలకు శుక్రవారం యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామనుజాపూర్ గ్రామ సర్పంచ్ పెండెల అశోక్, ఉప సర్పంచ్ రావుల రవి హాజరై చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ చేసి మాట్లాడుతూ పిల్లలకు ప్రభుత్వం ద్వారా వచ్చే పౌష్టికాహారం మెనూ ప్రకారం సక్రమంగా అందించాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లో విద్యార్థుల హాజరు శాతం పెరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల టీచర్ రజిత, అంగన్ వాడీ టీచర్లు నాగుల వరలక్షి ్మ, ఎనగందుల సునీత, కట్ల పూజారాణి, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు వివరాలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఎన్నికలలో వార్డుల వారిగా అధికారులు ధ్రువీకరించిన గెలిచిన అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి . 1వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏ.పద్మ 270 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏ.పద్మ 430 బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏ.శిరీష 11 ఓట్లు బి జె పి అభ్యర్థి ఎం.చరిత 152 ఓట్లు నోట 2 ఓట్లుచెల్లని ఓట్లు 4 మొత్తం 599 ఓట్లు పోల్ అయ్యాయి. 2వ వార్డు లో బి ఆర్ ఎస్ అభ్యర్థి కె లక్షి ్మ 67 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారుబి ఆర్ ఎస్ అభ్యర్థి కె.లక్షీ ్మ 328కాంగ్రెస్ అభ్యర్థి బి. మొగిలివ్ 261బి జె పి అభ్యర్థి ఎన్.సంపత్ 06సి పి యం పార్టీ అభ్యర్థి కి 04నోట 02 చెల్లని ఓట్లు 10 మొత్తం 611 ఓట్లు పోల్ అయ్యాయి. 3వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓ.వసంత 212 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఓ.వసంత 340 ఓట్లు బి ఆర్ ఎస్ అభ్యర్థి సుల్తాన్ 71 ఓట్లు బి జె పి అభ్యర్థి జి.మాధవి 128 ఓట్లు స్వతంత్ర అభ్యర్థి 38 ఓట్లు నోట 4 ఓట్లుచెల్లని ఓట్లు 10 మొత్తం 591 ఓట్లు పోల్ అయ్యాయి. 4వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.పావని 67 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.పావని 311 ఓట్లుబి జె పి అభ్యర్థి టి.సంధ్యారాణి 18 ఓట్లు బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏ.స్వరూప 244 ఓట్లునోట 2 ఓట్లు చెల్లని ఓట్లు 6 మొత్తం 581 ఓట్లు పోల్ అయ్యాయి. 5వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.దివ్య 99 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.దివ్య 280 ఓట్లుబి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కే.ప్రేమ 181 ఓట్లుబి జె పి పార్టీ అభ్యర్థి ఎన్.రాధిక 45 ఓట్లుస్వతంత్ర అభ్యర్థి 38 నోట 2 ఓట్లు చెల్లని 6 ఓట్లుమొత్తం 552 ఓట్లు పోల్ అయ్యాయి. 6వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సి హెచ్ చంద్రకళ 8 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ




అభ్యర్థి సి. హెచ్ చంద్రకళ 246బి జె పి పార్టీ అభ్యర్థి ఈ.రాకేష్ 238 ఓట్లుబి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి యం.ఉమ 41 ఓట్లుచెల్లని ఓట్లు 3 మొత్తం 528 ఓట్లు పోల్ అయ్యాయి. 7వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బి.సునీత 62 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బి.సునీత 323 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.సుమలత 261 ఓట్లు బి జె పి పార్టీ అభ్యర్థి శివరామ్ 23 ఓట్లు స్వతంత్ర అభ్యర్థి 4 ఓట్లు నోట 2 ఓట్లు చెల్లని ఓట్లు 4 మొత్తం 617 ఓట్లు పోల్ అయ్యాయి. రెండవ రౌండ్ ఫలితాల వివరాలు 8వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.స్వాతి 64 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.స్వాతి 291 ఓట్లు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్.గీత 43 ఓట్లు బి జె పి పార్టీ అభ్యర్థి ఎన్.సునీత 227 ఓట్లు స్వతంత్ర అభ్యర్థి 0 చెల్లని ఓట్లు 3 మొత్తం 564 ఓట్లు పోల్ అయ్యాయి. 9వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి వాణి 40 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి వాణి 224 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.శ్రావణి 184 ఓట్లుబి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎస్.రామ శైలేజ 78 ఓట్లు బి జె పి పార్టీ అభ్యర్థి ఎం.మోనిక 12 ఓట్లు ఇతర స్వతంత్ర అభ్యర్థులకు వచ్చిన ఓట్లు 5 నోట 1చెల్లని ఓట్లు 03మొత్తం 507 ఓట్లు పోల్ అయ్యాయి 10వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. సుస్మిత 211 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. సుస్మిత 323 ఓట్లుబి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఈ.సుజాత 98 ఓట్లుబి జె పి పార్టీ అభ్యర్థి వి. స్వాతి 101 ఓట్లు నోట 2చెల్లని ఓట్లు 16 మొత్తం 652 ఓట్లు పోల్ అయ్యాయి. 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.నవీన్ 129 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.నవీన్ 349 ఓట్లుబి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బి.కుమారస్వామి 220 ఓట్లుబి జె పి పార్టీ అభ్యర్థి ఈ.వంశీ 37 ఓట్లు నోట చెల్లని ఓట్లు 7 మొత్తం 614 ఓట్లు పోల్ అయ్యాయి. 12వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి పోరిక రాజు 21 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. అభ్యర్థి పోరిక రాజు 253 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.అశోక్ 146 ఓట్లుబి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎస్.వెంకటేశ్వర్లు 232 ఓట్లు బి జె పి పార్టీ అభ్యర్థి సి హెచ్ బిక్షపతి 12నోట 1చెల్లని ఓట్లు 11 మొత్తం 655 ఓట్లు పోల్ అయ్యాయి. 13వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సి హెచ్ సాంబయ్య 70 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సి హెచ్ సాంబయ్య 186 ఓట్లు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సి హెచ్ వెంకటేష్ 102 ఓట్లుబి జె పి పార్టీ అభ్యర్థి సి హెచ్ రవి 116 ఓట్లు సి పి యం పార్టీ అభ్యర్థి రత్న నిఖిల్ 16 ఓట్లు డి ఎస్ పి పార్టీ అభ్యర్థి జేరిపోతుల కర్ణాకర్ 8 ఓట్లు మొత్తం స్వతంత్ర అభ్యర్థులకు వచ్చినవి 125 ఓట్లునోట 1చెల్లని ఓట్లు 8మొత్తం 562 ఓట్లు పోల్ అయ్యాయి 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాహిన్ మీర్జా 161 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాహిన్ మీర్జా 290 ఓట్లు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎం.మంజుల 95 ఓట్లు బి జె పి పార్టీ అభ్యర్థి వై. లక్షీ ్మ భవాని 129 ఓట్లుస్వతంత్ర అభ్యర్థి 45 ఓట్లు నోట 1చెల్లని ఓట్లు 2 మొత్తం 562 ఓట్లు పోల్ అయ్యాయి. మూడవ రౌండ్ ఫలితాల వివరాలు 15వ వార్డు లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రేసోజు పద్మ 140 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రేసోజు పద్మ 295 ఓట్లుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిర్మల బండారు 155 ఓట్లుబి జె పి పార్టీ అభ్యర్థి రమ వలబోజు 10 ఓట్లు స్వతంత్ర అభ్యర్థి గౌసియా ఎం ఏ 76 ఓట్లు నోట 2చెల్లని ఓట్లు 3మొత్తం 541 ఓట్లు పోల్ అయ్యాయి. 16వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ కుతుబుద్దీన్ 25 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ కుతుబుద్దీన్ 175 ఓట్లుబి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పైడిమల్ల భాస్కర్ 150 ఓట్లు బి జె పి పార్టీ అభ్యర్థి సూర్యదేవర విశ్వనాథ్ 52 ఓట్లుఇతర స్వతంత్ర అభ్యర్థులకు వచ్చిన ఓట్లు 52 నోట చెల్లని ఓట్లు 3మొత్తం 440 ఓట్లు పోల్ అయ్యాయి. 17వ వార్డు లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి భారత్ కుమార్ గోనెల 23 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి భారత్ కుమార్ 250 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇమ్మడి రాజు 227 ఓట్లు బి జె పి పార్టీ అభ్యర్థి ఎలుకతుర్తి శ్రీహరి 19 ఓట్లు నోట చెల్లని ఓట్లు 3 మొత్తం 499 ఓట్లు పోల్ అయ్యాయి 18వ వార్డు లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బైకని అనూష 97 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బైకని అనూష 300 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జక్కుల కోమల 203 ఓట్లు బి జె పి పార్టీ అభ్యర్థి నగరపు శైలజ 07 ఓట్లు నోట 1చెల్లని ఓట్లు 1 మొత్తం 512 ఓట్లు పోల్ అయ్యాయి 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొడల ఓం ప్రకాష్ 4 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొడల ఓం ప్రకాష్ 187 ఓట్లు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి అనుముల సురేష్ 183 ఓట్లుబి జె పి పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి చింతలపూడి 124 ఓట్లు నోట 2చెల్లని ఓట్లు 6మొత్తం 502 ఓట్లు పోల్ అయ్యాయి. 20వ వార్డులో బి జె పి పార్టీ అభ్యర్థి కొత్త సురేందర్ 38 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. బి జె పి పార్టీ అభ్యర్థి కొత్త సురేందర్ 211 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హత్కర్ ప్రశాంత్ 154 ఓట్లు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఆంగోత్ సరిత 173 ఓట్లు నోట 2చెల్లని ఓట్లు 2 మొత్తం 542 ఓట్లు పోల్ అయ్యాయి ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ, ఆర్ డి ఓ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ రమేష్, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

# మెస్‌బిల్లు తగ్గించాలని పరిపాలన భవనం ముట్టడించి ధర్నా

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులకు పెంచిన మెస్సు బిల్లులను తగ్గించాలని, అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం యూనివర్సిటీలో విద్యార్థులతో కలిసి ర్యాలీగా వచ్చి యూనివర్సిటీ పరిపాలన భవనాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. అనంతరం స్పందించిన యూనివర్సిటీ విసి.ఆచార్య ప్రతాప్‌రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం యూనివర్సిటీ కమిటీ హాల్‌లో విద్యార్థులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధర్నాచేసే క్రమంలో యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో ఫోన్లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడి విద్యార్థుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ



అవినీతి పరులకు విచారణ కమిటీ అనుకూలంగా ఉంటూ వారికి కొమ్ము కాస్తుందన్నారు. కాకతీయ యూనివర్సిటీలో గతంలో వచ్చిన అవినీతి ఆరోపణల మీద ఎస్ఎఫ్ఐ పోరాటాలు చేసిన క్రమంలో యూనివర్సిటీ విసి రిజిస్ట్రార్ స్పందించి ఈ విషయంపై నిజ నిర్ధారణకోసం కొంతమంది సీనియర్ యూనివర్సిటీ అధ్యాపకులతో విచారణ కమిటీవేశారు. ఈ కమిటీవేసి రెండు మూడు నెలలు గడుస్తున్న కూడా ఎవరు అవినీతిపరులో యూనివర్సిటీ విచారణ కమిటీ తెలుపలేదన్నా రు. యూనివర్సిటీలో ఉన్నటువంటి హాస్టల్స్ డైరెక్టర్ అలాగే జేడీలు విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా వారికి సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా యూనివర్సిటీ డబ్బులను వారియొక్క సొంత అవసరాలకు వాడుకొని తప్పుడు లెక్కలు చూపిస్తున్నారన్నారు. ఈనేపథ్యంలోఈ యొక్క విచారణ కమిటీ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు రణదీప్ సురాజ్ నాని సందీప్ కళ్యాణ్ పవన్ రాకేష్ రెడ్డి అరుణ్ నాగరాజ్ పవన్ అరుణ్ అవినాష్ పవన్ కుమార్ సాయి మహేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.







## కేయూ డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



నవంబర్ నెలలో నిర్వహించిన కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరిక్షల పలితాలను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం శుక్రవారం విడుదల చేశారు. ఫలితాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్‌లో చూడవచ్చు అన్నారు. అన్ని కోర్స్‌లు కలిపి మొదటి సెమిస్టర్ 27శాతం, మూడవ సెమిస్టర్ 31శాతం, ఐదవ సెమిస్టర్ 42శాతం ఉత్తిర్నత సాధించారు.

## విలాసాగర్ లో కందికొండ మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట మధూకర్

**బాధిత కుటుంబానికి అండగా ఉంటాం**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



కాటారం మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన కందికొండ మల్లేష్ ఇటీవల మరణించగా, విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం వారి నివాసాన్ని సందర్శించారు. ముందుగా మల్లేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్లేష్ అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, పార్టీ పరంగా మరియు వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శ కార్యక్రమంలో పుట్ట మధూకర్ వెంట స్థానిక నేతలు మరియు మల్లేష్ ఆత్మీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, చిట్యాల సమ్మయ్య, చీమల వంశీ, బొడ్డు రాజబాపు.రామిల్ల రాజు, కందికొండ రాజు, మునిమందా మధుకర్, కందికొండ తిరుపతి.కందికొండ సమ్మయ్య, తిప్పిరీ రమేష్, తిప్పిరి శ్రీనివాస్, చిగురు రాజు.దాకని లక్ష్మణ్, క్యాపరబోయిన మహేష్ తదితరులు ఉన్నారు.

## 30 ఏళ్ల కల నెరవేర్పు.

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 13**

ఆత్మకూర్ మండలంలోని రాయకుంట చెరువుకు 30 సంవత్సరాలుగా మూతపడ్డ కాలువకు మళ్లీ జీవం పోసి రైతుల కలను సాకారం చేశారు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు. పెద్ద చెరువు నుంచి రాయకుంటకు వచ్చే ప్రధాన కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం, చెట్లు తొలగించి శుక్రవారం ఉదయం రైతులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తూము ద్వారా నీటిని విడుదల చేశారు.రాయకుంట చెరువుకు వర్షపు నీరు వచ్చే కాలువ మూతపడటంతో సుమారు 1400 ఎకరాల ఆయకట్టు రైతులు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను రైతులు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి కాలువను మరమ్మతు చేయించి పెద్ద చెరువు నుంచి నీటిని విడుదల చేయించినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ, గత 30 ఏళ్లుగా నీరు రాక రైతులు అవస్థలు పడుతున్నారని, రైతాంగ సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పుడు నీరు అందడంతో ఆయకట్టు రైతులు రబీ పంట సాగు చేసుకునే అవకాశం లభించిందని చెప్పారు. రైతుల ఆనందం కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఆత్మకూరును ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,



కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి సహకారంతో ప్రభుత్వ నిధులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని, గ్రామంలో ఎవరికైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## బాధితుల వద్దకే వెళ్లి కేసు నమోదు

**ఎస్సై జక్కుల పరమేష్.**

**శాయంపేట,ఫిబ్రవరి 13,(ప్రభాతవార్త)**

శాయంపేట గ్రామానికి చెందిన కొలగాని దేవేందర్ (రామయ్య కుమారుడు) లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ కాజిపేటకు కిరాయికి వెళ్లి తిరిగి బాలాజీ రోబో శాండ్‌కు వెళ్తున్న క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున ప్రమాదానికి గురయ్యాడు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున మందారిపేట గ్రామ శివారులోని గుట్టల వద్ద పొగమంచు కారణంగా లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ దేవేందర్ తీవ్రంగా గాయపడ్డాడు.వెనుక నుంచి వస్తున్న బాలాజీ రోబో శాండ్ వాహన డ్రైవర్లు నిమ్మల సతీష్, జలిగపు నాగరాజులు వెంటనే 108 కు సమాచారం అందించి అంబులెన్స్‌లో పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దేవేందర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ పరకాల ఆసుపత్రికి వెళ్లి మృతుడి తల్లి కొలగాని రమ వద్ద నుంచి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు. అనంతరం పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించడంతో పాటు నమోదు చేసిన కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని అందజేశారు.

## దామెర లో అర్ధరాత్రి మొరం దందా

**ఫిబ్రవరి13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా అక్రమ మొరం దందా కొనసాగిస్తున్నారు. దామెర శివారు ప్రాంతంలో పెద్ద గుట్ట దగ్గర బారీ వాహనాల తో ఇష్ట రీతిగా ప్రభుత్వ భూముల ఆనవాళ్లు లేకుండా మొరం తోడి అక్రమ సంపాదనకు తెరలేపారని మండల ప్రజలు వాపోతున్నారు. ప్రతి రోజు అర్ధరాత్రి దాటాక విచ్చలవిడిగా లారీల తో నగరంలోకి మొరం పంపించి జేబులు నింపుకునే పని లో పడ్డారని పలువురు మండిపడుతున్నారు.పెద్ద గుట్ట ను అర కిలో మీటర్ మేర పంది కొక్కుల్ల తోడడం జరిగిందని అన్నారు.అధికారుల అండదండలు ఉన్నాయి కాబట్టే ప్రభుత్వ భూమిని కొల్లగొడుతున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు ఎన్నిసార్లు అధికాలకు సమాచారం అందించిన పట్టించుకోకపోవడం తో మొరం మాఫియా వెనుక వారి హస్తం ఉండచ్చాని అనుమానం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు పట్టించుకోని పర్యావరణన్ని, ప్రభుత్వ భూముల ను కాపాడాలని మండల ప్రజలు, కోరుతున్నారు.








## నూతన ప్రజా ప్రతినిధుల సమన్వయ సమావేశం

**ధర్మసాగర్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సమన్వయ సన్మాన పరిచయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు అమలు విధానాలపై సర్పంచులకు వివరించారు. గ్రామాల అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులపై పరస్పర చర్చలు జరిపి బాధ్యతలపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్డిఓ మేన శ్రీను మాట్లాడుతూ, ప్రజలు నూతనంగా ఎన్నికైన సర్పంచులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, ఆ ఆశలను నెరవేర్చే దిశగా అంకితభావంతో పనిచేయాలని



సూచించారు .ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, మండల విద్యాధికారి రామ్ ధన్, అంగన్‌వాడి సూపర్వైజర్లు కవిత, ముష్రత్, ఏపిఎం మహేందర్, అదనపు ఈజీఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. సంపత్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శివశంకర్, ఏఈలు చంద్రు నాయక్, సుధా, పశు వైద్యాధికారి భూమయ్య, వ్యవసాయ అధికారి రాజేష్, పీహెచ్సీ డాక్టర్ పుట్ట మహేందర్ ఎం పి ఓ అఫ్జల్ పాషా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పుర' పోరులో కాంగ్రెస్‌కే ఆధిక్యత

**( పరకాల ప్రభాత వార్త**

)మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిక్యాన్ని చాటుకుంది. పరకాల మున్సిపాలిటీలో ప్రత్యర్థి పార్టీల కంటే ఎక్కువ సంఖ్యలో స్థానాలను కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. అయితే చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులను సొంతంగా కైవసం చేసుకునేందుకు సరిపడా మెజార్టీని సాధించింది. మొత్తం 22వార్డు స్థానాలకు గాను కాంగ్రెస్ అభ్యర్థులు 13మంది కౌన్సిలర్లుగా ఎన్నికవడంతో చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులను ఆ పార్టీ దక్కించుకోవడం లాంఛనప్రాయంగా మారింది. ఆర్ఎస్6 స్థానాలు, బీజేపీ 3 స్థానాల్లో సంతృప్తిపడాల్సి వచ్చింది.శుక్రవారం పట్టణంలోని గణపతి కళాశాలలో జరుగగా కాంగ్రెస్ అభ్యర్థులు ఆదిక్యం సాధించారు. ఎన్నికల అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 1వ వార్డు నుండి దుబాసి వెంకటస్వామి (బి ఆర్ ఎస్), 2వ వార్డు నుండి బొచ్చు శ్యామల (బిఆర్ఎస్), 3వ వార్డు పోరండ్ల మోనిక (కాంగ్రెస్), 4వ వార్డు నుండి ఏకు దివ్య (కాంగ్రెస్), 5వ వార్డు నుండి గొడుగు రజిత (బిఆర్ఎస్), 6వ వార్డు నుండి తుమ్మల రాణి(బిఆర్ఎస్), 7వ వార్డు నుండి పావుశెట్టి సునీల్ (కాంగ్రెస్), 8వ వార్డు నుండి నల్లెల్ల కుమార్ (కాంగ్రెస్), 9వ వార్డు నుండి బెజ్జంకి పూర్ణ చారి (బీజేపీ), 10వ వార్డు నుండి పసుల లావణ్య(కాంగ్రెస్), 11వ వార్డు నుండి గూడెల్లి సదన్ కుమార్ (కాంగ్రెస్), 12వ వార్డు నుండి ఆకుల లావణ్య (బిజెపి), 13వ వార్డు నుండి బొచ్చు మాధవి లత(కాంగ్రెస్), 14వ వార్డు నుండి పడిదల దీప్తి (బిఆర్ఎస్), 15వ వార్డు నుండి కుక్కల విజయ్ కుమార్ (బీజేపీ) గెలుపొందారు. 16వ వార్డు నుండి బండి శ్రీధర్ (కాంగ్రెస్), 17వ వార్డు నుండి బొచ్చు సుభద్ర (కాంగ్రెస్), 18వ వార్డు నుండి రెగూరి కరుణ (బి ఆర్ఎస్), 19వ వార్డు నుండి కొయ్యడ శ్రీనివాస్ (కాంగ్రెస్), 20వ వార్డు నుండి పాలకుర్తి శ్రీనివాస్ (కాంగ్రెస్), 21వ వార్డు నుండి సుధమల్ల రమేష్ (కాంగ్రెస్), 22వ వార్డు నుండి అల్లే దశరథం (కాంగ్రెస్) అభ్యర్థులు గెలిచారు.

## ఒక్క ఓటుతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

**పరకాల, ఫిబ్రవరి 13 (ప్రభాత వార్త )**

ఒక్క ఓటు అభ్యర్థుల జీవితాలను తలకిందులు చేస్తుందనడానికి శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు నిదర్శనంగా నిలిచాయి.పరకాల పురపాలక సంఘం పరిధిలోని 17 వ వార్డు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బొచ్చు సుభద్ర ఒక్క ఓటుతో గెలుపొందారు. ప్రత్యర్థి అభ్యర్థి ఆందోళనకు దిగడంతో రీకౌంటింగ్ నిర్వహించినా చివరకు సుభద్రనే విజయం వరించింది. పరకాల పట్టణంలోని గణపతి డిగ్రీ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపు అధ్యంతం ఉత్కంఠ భరిత వాతావరణంలో జరిగింది. అయితే ఓట్ల లెక్కింపు సందర్భంగా అభ్యర్థులకు టెన్షన్ వాతావరణం నెలకొంది. 17వ వార్డులో కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు బరిలో నిలిచారు. హూ ఆర్ యు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుభద్రకు 369 ఓట్లు, బి ఆర్ఎస్ అభ్యర్థి శనిగరం రజిని కి 368 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి సుభద్ర ఒక్క ఓటుతో విజయం వరించింది. తన గెలుపు పై స్పష్టత లేకపోవడంతో అనుమానంతో బిఆర్ఎస్ అభ్యర్థి శనిగ్నర రజిని



రికౌంటింగ్ కు పట్టుబట్టారు. రీ కౌంటింగ్ చేసిన అదే ఫలితం వచ్చినట్లు ఎన్నికల అధికారులు ద్వికరించారు. దీంతో కౌంటింగ్ కేంద్రం బయట కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

## రౌతూ మనోహర్ ఆశయ సాధనకై పోరాడాలి



**పరకాల ఫిబ్రవరి 13 (ప్రభాత వార్త )**

కామ్రేడ్ రౌతూ మనోహర్ తుది శ్వాస వరకు సిపిఎం పార్టీ ఆశయ సాధన కోసం పనిచేసిన మహా నాయకుడు ఆయన ఆశయ సాధన కోసం పోరాటం చేయడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులని సిపిఎం హన్మకొండ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం వ్యవసాయ మార్కెట్ ఎదుట ఉన్న రౌతు మనోహర్ స్తూపం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభకు జిల్లా కమిటీ సభ్యుడు దొగ్గల తిరుపతి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... పరకాల ప్రాంతంలో మనోహర్ సిపిఎం పార్టీ నిర్మాతలలో ఒకరని ఆయన కొనియాడారు పేదలు వ్యవసాయ కూలీలు కార్మికులు హమాలీల కూలిపోరాటాలు ఇతర సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. పార్టీ పత్రికను నడపడంలో చాలా కీలకంగా పని చేశారని ఇతర ప్రజా సంఘాలను నిర్మించడంలో కీలకపాత్ర పోషించాలని ఆయన అన్నారు. ఆయన జీవితం మొత్తం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. బ్రతికి ఉన్నంతకాలం ప్రజలకు సేవ చేయడంతో పాటు మరణించిన తర్వాత తన భౌతిక దేహాన్ని సమాజానికి ఉపయోగపడే పద్ధతుల్లో కాకతీయ మెడికల్ కాలేజీ కి ఇవ్వడం ఆదర్శప్రాయం అని కొనియాడారు. తన కుమారులను సమాజం హితం కోసం పనిచేసేటట్లు తీర్చిదిద్దారని ఆయన అన్నారు. అనంతరం తన కుమారులైన సామాజిక ఉద్యమకారుడు రౌతు రమేష్ కుమార్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ మాట్లాడుతూ తన తండ్రి ఆశయసాధన కోసం ఆయన చూపిన మార్గంలో పయనిస్తామని సమాజం పట్ల అవగాహన పెంపొందించే పద్ధతులో తీర్చిదిద్దానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల. చక్రపాణి,సిపిఐ సీనియర్ నాయకులు ఇల్లందుల రాములు, సిపిఎం పట్టణ నాయకులు బొచ్చు కళ్యాణ్ బొచ్చు ఈశ్వర్,ప్రజా సంఘాల నాయకులు నక్క చిరంజీవి,లంక దాసరి అశోక్, బోట్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు

**పరకాల ఫిబ్రవరి 13 (ప్రభాత వార్త )**

పరకాల మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు కార్యక్రమం శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని గణపతి డిగ్రీ కళాశాలలో పరకాల మున్సిపల్ కు సంబంధించి ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. ఈ సందర్భంగా మొదటగా అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. కౌంటింగ్ కేంద్రం దగ్గర మూడంచెల బందోబస్తును ఏర్పాటు చేశారు. ఏసీపీ సతీష్ బాబు ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల దగ్గర గట్టి నిఘాను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి అవంతరాలు జరగకుండా తీసుకున్నటువంటి చర్యలు సఫలీకృతమయ్యాయి. పరకాల మున్సిపాలిటీకి సంబంధించిన ఫలితాలు మధ్యాహ్నం 3 గంటల్లోపే అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో పాటు మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా జిల్లా ఎన్నికల పరిశీలకులు సైతం గణపతి డిగ్రీ కళాశాలకు చేరుకుని ఓట్ల లెక్కింపు ప్రారంభమైనట్లు తేటతెల్లమైంది. కాగా ఎన్నికల ఫలితాల సందర్భంలో ఒకపక్క అభ్యర్థులు, మరోపక్క విధులు నిర్వహిస్తున్న అధికార యంత్రాంగం సైతం ఓటర్లు ఇచ్చిన తీర్పు పట్ల అవాక్కైయ్యారు. పరకాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ కు స్పష్టమైన మెజారిటీని ఇవ్వడంతో కౌంటింగ్ కేంద్రం దగ్గర జోరుగా చర్చ జరిగింది.ఏదిఏమైనప్పటికినీ ప్రశాంతంగా మున్సిపల్ ఓట్ల లెక్కింపు పూర్తి కావడం, ఫలితాలు వెల్లడి కావడంతో ఇటు పోలీసులు, అటు అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

## ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే వేడుకలు

**నడికుడ, ఫిబ్రవరి 13(ప్రభతవార్త ):**



సరోజినీ నాయుడు పుట్టినరోజు సందర్భంగా పులిగిల్ల ప్రాథమికున్నత పాఠశాలలో ఘనంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సందర్భంగా విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరంపాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ.సరోజిని నాయుడు గొప్ప కవయిత్రి స్వాతంత్ర్య సమరయోధురాలు మంచి వక్త అని వివరించారు. ఆమెను "నైటింగలే అఫ్ ఇండియా "గా పిలుస్తారని తెలియజేశారు. ఆంగ్ల భాష ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులు రోజూ ఇంగ్లీష్ మాట్లాడే అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ భాష ద్వారా ప్రపంచంతో అనుసంధానం సాధ్యమవుతుందని చెప్పారు.విద్యార్థులు ఇంగ్లీష్‌లో ప్రసంగాలు పాటలు స్కిట్స్ పద్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు ఉమా , పద్మ , కవిత, ప్రదీప్ , రాజేష్ , నిరోషా కార్తీక్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.చివరగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం దేశభక్తి భావనలను పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు.

## పోటాపోటీగా విజయోత్సవ ర్యాలీలు



**పరకాల, ఫిబ్రవరి 13 (ప్రభాత వార్త)**

పరకాల మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెల్లడి కావడంతో పట్టణంలోని వార్డులన్నీ సందడిగా మారాయి. గెలుపొందిన అభ్యర్థులు వార్డులలో పోటాపోటీగా విజయోత్సవ ర్యాలీలు తీశారు. పెద్ద ఎత్తున బాణసంచాలు కాలుస్తూ రంగులు చల్లుకుంటూ ద్విచక్ర వాహనాలపై ర్యాలీలు తీసి హంగామా చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు తమతమ గెలుపొందిన అభ్యర్థుల వార్డులలో ర్యాలీలు నిర్వహించారు. గెలుపొందిన అభ్యర్థులకు పూలదండలు వేసి వార్డులలో ఊరేగించారు. వారి వారి అనుచరులు డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ ఆనందంలో మునిగి తేలారు.కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయిలో మెజార్టీ రావవడంతో ఎవరికి వారు ర్యాలీలు తీసారు. అంబేద్కర్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ నాయకులు తమ పార్టీ తరుపున పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థులతో సంబరాలు జరిపారు. బస్టాండ్ చౌరస్తా లో కాంగ్రెస్ నాయకులు తమ అభ్యర్థి సుధమల్ల రమేష్ తో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించారు.

## నీరుకుళ్ళ గ్రామంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం

**ఆత్మకూర్ ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:**

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ పల్లె దావఖనలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ తడక నీరజ శ్రీను ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యంపై నిరక్ష ్యం చేయకుండా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. చిన్నపాటి అనారోగ్య సమస్యలు ఉన్నా వెంటనే పల్లె దావకానలో సంప్రదించాలని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, టీకాలు సమయానికి వేయించుకోవడం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జితేందర్ రెడ్డి, ఏఎన్ఎం మమత, ఆశా వర్కర్ ఉమా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట కౌటింగ్ సెంటర్ వద్ద ఉద్రిక్తత

### రోడ్డు పై దర్నాకు దిగిన
### బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

**వర్ధన్నపేట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ రసవత్తరంగా మారింది. 12వార్డుల్లో ఆరు వార్డుల్లో బీఆర్ఎస్ ఐదు వార్డుల్లో కాంగ్రెస్ గెలువగా ఒక్క వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. వర్ధన్నపేటలో 12 వార్డు ఓట్ల లెక్కింపులో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని బీఆర్ఎస్ నేతలు కౌంటింగ్ కేంద్రం వద్ద ఆందోళన చేశారు. మొదట ఏడు ఓట్ల తేడాతో టిఆర్ఎస్ గెలిచిందని ప్రకటించి, అనంతరం 13 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లు ఆర్.వో తెలుపడాన్ని నిరసిస్తూ ఆందోళన చేశారు. 11వ వార్డును బిఆర్ఎస్ అభ్యర్థికి ఆదిక్యముంటే నాలుగుసార్లు కాంగ్రెస్ అభ్యర్థి కోసం రీకౌంటింగ్ నిర్వహించిన అధికారులు టిఆర్ఎస్ అభ్యర్థి గెలిచిన చోట



రీకౌంటింగ్ పేరుతో కాంగ్రెస్ అభ్యర్థికి విజయం ప్రకటించారు. తాము రీకౌంటింగ్ కోరిన పట్టించుకొక పోవడంపై మండిపడ్డారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో 12వ వార్డులో రికౌంటింగ్ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్.బైటయించారు. ఎన్నికల అధికారులు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ఆరూరి రమేష్ ఆరోపించారు. పరిస్థితులు ఉద్రికత్తం కావడంతో వెంటనే మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ను అరెస్ట్ చేసి రాయపర్తి పోలీస్ స్టేషన్ కి తరలిచారు. ఐదో వార్డు స్వతంత్ర అభ్యర్థి శిబారాణి ఓటు చైర్మన్ ఎంపికలో కీలకం కావడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు కిడ్నాప్ చేసినట్టు తండావాసులు ఆరోపించారు. మా అభ్యర్థిని మాకు అప్పగించండని తండావాసులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి వెళ్ళగా నేరుగా ఎమ్మెల్యే తమపై చేయి చేసుకున్నాడు. స్వతంత్ర అభ్యర్థి తరపు అనుచరులు జాతీయ రహదారి 563 పై ధర్నాకు దిగడంతో కిలో మీటర్ మేర ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు నిలిచిపోయాయి. క్యాంపుకు తరలిన బీఆర్ఎస్ అభ్యర్థులు క్యాంపు నుంచి వర్ధన్నపేట మున్సిపాలిటీ కౌంటింగ్ కేంద్రానికి వచ్చి ఎన్నిక ధృవపత్రాలు తీసుకుని మళ్లి క్యాంపుకు తరిలివెళ్లారు.

## వరంగల్ వార్త

## జడ్పీహెచ్ఎస్ గంగదేవిపల్లిలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

**గీసుగొండ ప్రభాతవార్త.**



గీసుగొండ మండలంలోని గంగదేవి పల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయునిలను పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఈరోజు సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఖిఇంగ్లీష్ లాంగ్వేజ్ డే ఖిసెలబ్రేషన్స్ హెడ్మాస్టర్ అబ్దుల్ రజాక్ అధ్యక్షతన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కల్లూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, స్పీచ్ , క్విజ్ , డ్రాయింగ్ కాంపిటీషన్స్ అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానము చేశారు. ఈ పండుగలను జరుపుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది అని విద్యార్థిని, విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శ్రీనివాసాచార్య ,రతన్ సింగ్, స్వరూపారాణి, అనిత, మాధురి ,కుమారస్వామి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.ఈరోజు సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సెలబ్రేషన్స్ హెచ్ఎం అబ్దుల్ రజాక్ గారి అధ్యక్షతన ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్ కల్లూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, స్పీచ్, క్విజ్ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈరోజు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శ్రీనివాసచార్య, స్వరూప రాణి, అనిత, రతన్ సింగ్, మాధురి మరియు కుమారస్వామి పాల్గొన్నారు.

## ప్రజలకి గీసుగొండ పోలీసు అంతర్గత రక్షణ

**గీసుగొండ ప్రభాతవార్త**



గత కొన్ని రోజులుగా పరిసర ప్రాంతాలలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనితమ ఇళ్లకు ,దుకాణాలకు తప్పనిసరిగా తాళం వేసి వెళ్లాలని, నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను సురక్షి తంగా దాచుకోవాలని సూచించారు.రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలిని రానున్న వేసవి సెలవుల సమయంలో ఇళ్లను మూసి స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని. ఇంట్లో ఎవరూ లేకపోయినా అప్పుడప్పుడు ఇరుగు పొరుగు, పరిచయస్తులు ఇంటివైపు చూసేలా ఏర్పాట్లు చేసుకోవాలని,సెలవులకు ఇతర గ్రామాలకి వెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలనిఇంటి తాళాలను అందరికీ తెలిసే విధంగా కాకుండా జాగ్రత్తగా పెట్టుకోవాలనితమ ఇళ్లకు దిది కామెరాలు ఏర్పాటుచేసుకోవాలని ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ..ప్రజల భద్రత, సర్ప్రైజ్ వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వాహనాలను, వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించారు. "ప్రజల భద్రతే మా బాధ్యత"అని రక్షణ శాఖ ప్రజలకు ప్రత్యేక సూచనలు తెలియజేశారు.

## హెచ్ ఆర్ సి,సిఎం కార్యాలయాన్ని ఆశ్రయించిన కాలనీ వాసులు

**వరంగల్ సిటి ఫిబ్రవరి13 ప్రభాతవార్త**



చెరబండరాజు కాలనీ సమస్యల పరిష్కారం కోసం కాలనీ వాసులు మానవ హక్కుల కమిషన్ చైర్మన్ ను,సిఎం కార్యాలయాన్ని ఆశ్రయించారు.శుక్రవారం రోజున చెరబండరాజు కాలనీ వాసులు మానవ హక్కుల కమిషన్ చైర్మన్ తో తమ కాలనీ గోడును వినిపించారు.గత 23 సంవత్సరాల క్రితం 155 మందికి ప్రభుత్వ అధికారులు పట్టాలిచ్చారని, చెరబండరాజు కాలనీ లో ప్రస్తుతం 40 కుటుంబాలు పక్కా ఇల్లు నిర్మించి కొని ఇక్కడే జీవిస్తున్నామని తెలిపారు.25రోజులకు పైగా తమ కాలనీ కి మంచి నీటి సౌకర్యం లేకుండా చేశారని,ఆ విషయం పై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ ను,సంబంధిత అధికారుల ను కలిసిన న్యాయం జరగడం లేదని,ఇట్టి విషయం పై స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి విన్నవించినా నీరు బందు చేయడమే కాదు,కరెంట్, ఇండ్లు కూడా కూలగొడుతామని తెలిపారని హెచ్ అర్ సి చైర్మన్ కు లేఖ ద్వారా వివరించారు.అలాగే సిఎం ను కలువడానికి వెళ్ళగా రాష్ట్ర ముఖ్యమంత్రి అందుబాటు లో లేక పోయే సరికి సిఎం కార్యాలయం లో చెరబండరాజు కాలనీ వాసులు సమస్యల తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించామని తెలిపారు.

## గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్న సర్పంచ్, పాలనాధికారులు

**గీసుగొండ ప్రభాతవార్త.**



గీసుగొండ మండలంలో ని మరియపురం గ్రామం లో సర్పంచ్ అర్పిత తిరుమల్ రెడ్డి దిలీప్ రెడ్డి ,బిట్ల శివప్రసాద్ పంచాయతీ కార్యదర్శి సరిత ఆధ్వర్యంలో పారిశుధ్య, వీధి దీపాలు మంచినీటి సరఫరా, డ్రైనేజీ పూడికలు ,సామాజిక విద్య వివిధ అంశాల పైన కేంద్రీకరించి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దటం జరుగుతుంది. ఈ సందర్భంగా గ్రామాన్ని గీసుగొండ ఎంపీఓ పాక శ్రీనివాస్ సందర్శించి ఈ పారిశుద్ధ్య కార్యక్రమములో పాల్గొన్న వారందరిని అభినందించారు. మండలంలోని అన్ని గ్రామాలు ఈ విధంగా ఎవరికివారు ప్రత్యేక శ్రద్ధను వహించి అభివృద్ధి చేసుకోవాలని కోరారు.

## ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలనా మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో రెండోరోజు విస్తృత ఉపన్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ యం.విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ నేపథ్యంలో ఆర్థిక సంస్కరణలు వాటి ప్రభావం వలన భారత ఆర్థిక వ్యవస్థపై ఏవిధంగా ప్రభావితం చేసిందో తెలియజేస్తూ అనేక ప్రభుత్వ రంగ వ్యవస్థలు ఖాయిల పడటమేగాక అనేక మంది ఉద్యోగులు తమ ఉపాధిని కోల్పోయారని అందుకే నష్టానివారణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నేషనల్ రెన్యువల్ ఫండ్ ప్రభుత్వం ఉద్యోగ సహాయ కేంద్రాలద్వార స్వయంఉపాధి కార్యక్రమాలు రూపొందించి ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పెద్దమళ్ళ శ్రీనివాసరావు, డా.ఆకుతోట శ్రీనివాసులు, డా.చీకటి శ్రీను, డా.బుర్రి ఉమశంకర్, డా.వడ్డేపల్లి మోహన్, డా. దేవేంద్రచారీ పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ ప్రతిష్టను పెంచాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**




నాణ్యమైన బోధనతో పాటు సమగ్ర పరిశోధన కార్యక్రమాలను కొనసాగిస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింతగా పెంపొందించాలి" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ బోధనా సిబ్బందికి నవంబర్ నెలలో నిర్వహించిన కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీం (సీఏఎస్) ఫలితాలను విడుదల చేసిన సందర్భంగా, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సమక్షంలో పదోన్నతి ఉత్తర్వులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆచార్యులకు సీనియర్ ప్రొఫెసర్ హోదాకు, తొమ్మిది మంది సహఆచార్యులకు ఆచార్యులుగా, 29మంది సహాయ ఆచార్యులకు సహ ఆచార్యులుగా, ముగ్గురు సహాయ ఆచార్యులకు సెలక్షన్ గ్రేడ్ సహ ఆచార్యులుగా, ఇద్దరు సహాయ ఆచార్యులకు సీనియర్ స్కేల్ పదోన్నతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకుట్ బాధ్యులు ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, ఉప రిజిస్ట్రార్ పంజాల శ్రీధర్‌తో పాటు, ఇతర అకుట్ బాధ్యులు అడ్మినిస్ట్రేషన్ విభాగ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తగ్గేదే లే...! - జనగామ పురపోరులో హంగ్..!!

**- బీఆర్ఎస్ -13 కాంగ్రెస్-12,సీపీఐ(ఎం)-1**

**- ఇండిపెండెంట్ - 4**

**- పోలింగ్‌కేంద్రం వద్ద బీఆర్ఎస్ - కాంగ్రెస్ హంగామా**

**- రహస్యప్రదేశంలో "ఆ నలుగురు"..!**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలతో ఓ వైపు హైటెన్షన్.. మరోవైపు తగ్గేదే లే



అన్నట్లుగా బీఆర్ఎస్ పార్టీ 13వారులను గెలుచుకోగా కాంగ్రెస్‌పార్టీ 12వార్డులు సీపీఐ(ఎం)పొత్తులో ఒకటి మొత్తం 13వార్డులను గెల్చుకోవడంతో "హంగ్" ఏర్పడింది. కాగా, అనూహ్యంగా ఇండిపెండెంట్లు నలుగురు అభ్యర్థులు గెలువడంతో జనగామలో తీవ్ర



ఉత్కంఠ నెలకొంది. అయితే ఇద్దరు బీఆర్ఎస్‌లో కీలక నేతలుగా ఉన్నప్పటికీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి నిరాకరించగా మనస్థాపం చెందిన ఇద్దరు బీఆర్ఎస్ నేతలు ఇండిపెండెంట్‌లుగా బరిలో నిలిచారు. వీరిలో 5వ వార్డునుంచి మిద్దెపాక భాస్కర్, 15 వ వార్డు నుంచి మారబోయిన పాండు బీఆర్ఎస్ రెబెల్‌గా బరిలోనిలిచి గెలుపొందారు. వారికి తోడు మరో ఇద్దరు ఇండిపెండెంట్లుగా గెలిచిన కాంగ్రెస్ (రెబెల్) అభ్యర్థులు బీఆర్ఎస్ పార్టీకి సపోర్టు చేస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా ఇండిపెండెంట్ బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థులుకూడా మద్దతు పలుకుతున్నారని విశ్వసనీయ సమాచారం. కాగా, ప్రస్తుతం "ఆ నలుగురు" కూడా రహస్యప్రదేశంలో ఉండడంతో మున్సిపాలిటీని కైవసం చేసుకునేది ఎవరా అనే ఉత్కంఠ పరిస్థితి ప్రస్తుతం నెలకొంది.

**- కింగ్ మేకర్లుగా "ఆ నలుగురు"..:**

జనగామ పురపోరులో చివరకు నలుగురు అభ్యర్థులు కింగ్ మేకర్లుగా నిలిచారు. వారిలో 5వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచిన మిద్దెపాక భాస్కర్, 8వ వార్డు కౌన్సిలర్ సందుపట్ల మంజుల, 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండు, 23వ వార్డు కౌన్సిలర్ భూష పర్వతాలు



ఉన్నారు. వీరిలో ఇద్దరు బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థులు కాగా, మరో ఇద్దరు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు. కాగా, ఈ నలుగురు ఇప్పుడు జనగామ మున్సిపాలిటిలో కింగ్ మేకర్లుగా మారారు. ఆ నలుగురితో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ఇటు జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి జనగామ మున్సిపాలిటిలో తమ జెండాను పాతాలని

# పురపోరులో విజయంసాధించిన అభ్యర్థులు వీరే..

**జనగామ టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**

జనగామ పురపోరులో 30వార్డులకు నిర్వహించిన ఎన్నికల అనంతరం జనగామ జిల్లాకేంద్రంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో శుక్రవారం చేపట్టిన ఓట్ల లెక్కింపులో నువ్వా నేనా అనే విధంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు విజయాలు సాధించారు. కాగా, ఇరుపార్టీలకు సంబంధించి అభ్యర్థుల సంఖ్య సమం కావడంతో జనగామలో "హంగ్" నెలకొంది. జనగామలో 30వార్డులకు సంబంధించి విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.... 1వార్డు - సజ్జ దుర్గాప్రసాద్ (బీఆర్ఎస్) 689 ఓట్లు సాధించి విజయం సాధించగా, 2వ వార్డు -రామగళ్ల విజయ్‌కుమార్ (కాంగ్రెస్) 621ఓట్లతో విజయం సాధించారు. 3వ వార్డు - బూడిద జ్యోతి (సీపీఎం) 602ఓట్లతో విజయం సాధించగా, 4వ వార్డు - మంత్రి సుమలత (కాంగ్రెస్) 806 ఓట్లతో విజయం సాధించారు. 5వ వార్డు - మిద్దెపాక భాస్కర్ (ఇండిపెండెంట్) 510 ఓట్లతో విజయం సాధించగా, 6వ వార్డు - బుక్క భరద్వాజ్ (కాంగ్రెస్) 484ఓట్లతో విజయం సాధించారు. 7వ వార్డు - సాజిద్ కమర్ (బీఆర్ఎస్) విజయం సాధించగా, 8వ వార్డు - సందుపట్ల మంజుల (ఇండిపెండెంట్) విజయం



సాధించారు. 9వ వార్డు - గునిగంటి వెన్నెల (బీఆర్ఎస్) విజయం సాధించగా, 10వార్డు -నీరటి రజని (కాంగ్రెస్) 491 ఓట్లతో విజయం సాధించారు. 11వ వార్డు - ఎనగందుల అనూష (బీఆర్ఎస్) 506ఓట్లతో విజయం సాధించగా, 12వ వార్డు - వంగ ఉమా (కాంగ్రెస్) 655ఓట్లతో విజయం సాధించారు. 13వ వార్డు - పానుగంటి సువార్త (బీఆర్ఎస్) 698ఓట్లతో విజయం సాధించగా, 14వ వార్డు - తిరువెల్లి అండాలు (కాంగ్రెస్) 557ఓట్లతో మెజార్టీ సాధించారు. 15వ వార్డు - మారబోయిన పాండు (ఇండిపెండెంట్) 592ఓట్లతో మెజార్టీ సాధించగా, 16వ వార్డు - కడమంచి సుశీల (కాంగ్రెస్) 676ఓట్లతో విజయం సాధించారు. 17వ వార్డు - ఉడుగుల కిష్టయ్య (బీఆర్ఎస్)580 ఓట్లతో విజయం సాధించగా, 18వ వార్డు - గోపగోని సుగుణాకర్ (బీఆర్ఎస్) 687ఓట్లతో విజయం సాధించారు. 19వ వార్డు - దోర్నాల అనిత (కాంగ్రెస్) 435ఓట్లతో మెజార్టీ సాధించగా, 20వ వార్డు - దేవర రమ (బీఆర్ఎస్) 746ఓట్లతో విజయం సాధించగా, 21వ వార్డు - మామిడాల రజిత (బీఆర్ఎస్) విజయం సాధించగా, 22వ వార్డు - కడకంచి బాలమణి (కాంగ్రెస్) విజయం సాధించగా, 23వ వార్డు - భూష పర్వతాలు (ఇండిపెండెంట్) 508తో విజయం సాధించారు. 24వ వార్డు - గంగరబోయిన అనిత (బీఆర్ఎస్) విజయం సాధించగా, 25వ వార్డు - పాముకుంట్ల ప్రసాద్ (కాంగ్రెస్) 518ఓట్లతో విజయం సాధించగా, 26వ వార్డు - సెవెల్లి మధుసూదన్ (బీఆర్ఎస్)484 ఓట్లతో విజయం సాధించారు. 27వ వార్డు - చెంచారపు కరుణాకర్‌రెడ్డి (కాంగ్రెస్) 440ఓట్లతో విజయం సాధించగా, 28వ వార్డు - హాఫీజ్ ఫాతిమా (బీఆర్ఎస్) 724ఓట్లతో విజయం సాధించారు. 29వ వార్డు -ముస్త్యాల మౌనిక (బీఆర్ఎస్) 660ఓట్లతో విజయం సాధించగా, 30వ వార్డు - ఆరుట్ల రాంనర్సింహారెడ్డి (కాంగ్రెస్) 754ఓట్లతో విజయం సాధించారు.

# జనగామ వార్త



## స్టేషన్‌ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ హవా..

**- కాంగ్రెస్ - 13, బీఆర్ఎస్ - 5**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ ఎన్నికల్లో లెక్కింపులో కాంగ్రెస్ హవాతో స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంది. శుక్రవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో 18వార్డులకు గాను విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి... 1వార్డు - తాటికొండ మధు (బిఆర్ఎస్) 2వార్డు - గుర్రం హరినాథ్ (కాంగ్రెస్) 3వార్డు - గుర్రం హైమా (కాంగ్రెస్), 4వ వార్డు - బూర్ల రాజేశ్వర్ (బిఆర్ఎస్), 5వార్డు - చల్ల రమ్య (బిఆర్ఎస్), 6వ వార్డు - బలగాని అనిల్ గౌడ్ (బిఆర్ఎస్) 7వ



వార్డు - అన్నెపు సుమలత (కాంగ్రెస్), 8వార్డు - పొన్న రాజేష్ (బిఆర్ ఎస్), 9వార్డు -సంపత్ రాజ్ (కాంగ్రెస్), 10వార్డు - తోకలఅనూష (కాంగ్రె స్), 11వార్డు - నీల రాజమ్మ (కాంగ్రెస్), 12వ వార్డు - గట్టు సంగీత (కాంగ్రెస్), 13వ వార్డు - తాటికొండ వినయ్ కుమార్ (కాంగ్రెస్), 14వ వార్డు -పెసరు కృష్ణవేణి (కాంగ్రెస్), 15వవార్డు - బొల్లు లక్ష్మీ(కాం గ్రెస్), 16వ వార్డు -అంగడి రజిత (కాంగ్రెస్), 17వ వార్డు - పొన్నం స్వరూ ప (కాంగ్రెస్), 18వ వార్డు -పొన్న రవి (కాంగ్రెస్) విజయం సాధించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**జనగామ టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**

జనగామలోని సాయినగర్‌లో విద్యుత్ సరఫరాలో కొన్నిగంటల పాటు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని పట్టణ ఏఈ సౌమ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. సాయినగర్ 11కేవీ లైన్‌లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్‌లో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. జీఎంఆర్ కాలనీ, సాయినగర్, శ్రీనగర్‌కాలనీ, సాయిబాబా టెంపుల్, హౌసింగ్‌బోర్డు, ఇందిరమ్మ కాలనీ ఏరియాలలో 11కేవీ లైన్ వర్క్, మెయింటనెన్స్ జరుగుతుందని, ఆయా కాలనీల వాసులు సహకరించాలని కోరారు.

# ప్రశాంతంగా ఎన్నికల లెక్కింపు ప్రక్రియ

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**

జనగామ, స్టేషన్‌ఘన్పూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు సరళి శుక్రవారం విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. స్టేషన్ఘన్పూర్ 18వార్డులకు, జనగామ మున్సిపాలిటీలో 30వార్డులకు జరిగిన ఎన్నికలు, కౌంటింగ్ సజావుగా, ప్రశాంత వాతావరణంలో





నిర్వహించుటకు కృషిచేసిన జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన ప్రతీఒక్కరికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జనగామ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు బీఈడీ కాలేజ్ హైదరాబాదు రోడ్డులో అలాగే స్టేషన్‌ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ఓట్ల లెక్కింపు పల్లగుట్ట క్రాస్ రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కాలేజ్ నందు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు, సాధారణ అబ్జర్వర్ నరసింహారెడ్డి , జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అలాగే అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పర్యవేక్షణలో కౌంటింగ్ సరళి పారదర్శంగా,



నిష్పక్షపాతంగా ముగిసింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించుటకు జనగామ మున్సిపాలిటీలో 30టేబుల్స్, అలాగే స్టేషన్‌ఘన్పూర్ లో 18టేబుల్స్ ఏర్పాటుచేసి కౌంటింగ్ సూపర్వైజర్లను, అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్వైజర్లను నియమించారు. ఓట్లలెక్కింపు పూర్తయిన పిదప గెలుపొందిన అభ్యర్థులకు అధికారులు ఎన్నికైనట్లు ధ్రువపత్రాలను అందించారు. కౌంటింగ్ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసి డిసిపి రాజమహేంద్రనాయక్ ఇతర ఉన్నత పోలీసు అధికారులు పర్యవేక్షించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయినందున బ్యాలెట్ బాక్స్‌లను స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# నర్సంపేట మున్సిపాలిటీపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

## -సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు -డీలాపడ్డా బీఆర్ఎస్

నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నర్సంపేటలో హోరాహోరిగా జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది. ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకొని ఎన్నికల ముగింపు వరకు నర్సంపేటలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే పలువురు వాదనలు నిజమయ్యాయి. అదేవిధంగా పోలింగ్ ముగిసిన నాటి నుంచి సర్వేలన్ని కాంగ్రెస్ వైపే మెజార్టీ ఇచ్చాయి. 30 వార్డులలో 21 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా బీఆర్ఎస్ పార్టీ ఆరు, సిపిఎం 1, బిజెపి 1, స్వతంత్ర్య అభ్యర్థి 1 గెలుచుకున్నారు. దీంతో పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తామనుకున్న బీఆర్ఎస్ పార్టీ డీలా పడిపోయింది. నర్సంపేట మున్సిపల్‌పై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని బాహాటంగా చెప్పిన నాయకుల మాటలు డీలా పడిపోయాయి. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకొని వ్యూహాత్మకంగా పనిచేసి గెలుపుకు కారకులయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బహునాయకత్వం ఉన్నప్పటికి, ఫలితం, ఆశించిన మేరా రాలేదు. మొత్తానికి 30 వార్డులలో మ్యాజిక్ ఫిగర్‌ను దాటేసి విజయకేతనం ఎగరవేసిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీటాన్ని దక్కించుకుంది. గెలుపొందిన వార్డు అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1వ వార్డు కొత్తకొండ మేఘన(కాంగ్రెస్), 2వ వార్డు







క ా ం ె ఎ లి ్ల
వీణావిజేందర్‌రెడ్డి(కాంగ్రెస్), 3వ వార్డు ముత్తినేని శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెన్),







వెంకన్న(కాంగ్రెస్), 4వ వార్డు బీరం










భరత్‌రెడ్డి(కాంగ్రెస్), 5వ వార్డు పొన్నాల మనీష(కాంగ్రెస్) 6వ వార్డు పున్నం నర్సింహారెడ్డి(కాంగ్రెస్) 7వ వార్డు గందం నరేందర్(కాంగ్రెస్), 8వ వార్డు దొంగత



రజిత(స్వతంత్ర్య), 9వ వార్డు రాయిడి కీర్తిదుశ్యంత్‌రెడ్డి(బీఆర్ఎస్), 10వ వార్డు హన్మకొండ శ్రీధర్(సిపిఎం), 11వ వార్డు చీకటి స్వరూప ఒదయ్య(కాంగ్రెస్), 12వ వార్డు ఇస్లావత్ రమాగోపి(కాంగ్రెస్), 13వ వార్డు భూక్య మాతృరాథోడ్(కాంగ్రెస్), 14వ వార్డు బూస శిరీష(బీఆర్ఎస్), 15వ వార్డు ఏపూరి

16వ వార్డు బానోతు నవీన్(బీఆర్ఎస్), 17వ వార్డు మహ్మద్ అయూబ్(కాంగ్రెస్), 18వ వార్డు దొమ్మటి రమ్య(బీఆర్ఎస్), 19వ వార్డు ఎలకంటి విజయ్(కాంగ్రెస్), 20వ వార్డు శ్రీరామోజు రోజారాణి(కాంగ్రెస్), 21వ వార్డు శివరాత్రి స్వామి(బీఆర్ఎస్), 22వ వార్డు బానాల ప్రసన్నకుమార్(కాంగ్రెస్), 23వ వార్డు వేల్పుల శ్రీలత(కాంగ్రెస్), 24వ వార్డు బత్తిని రాజేందర్(కాంగ్రెస్), 25వ వార్డు పెండెం లక్ష్మీరామానంద్(కాంగ్రెస్), 26వ వార్డు మండల శ్రీదేవి శ్రీనివాస్(బీఆర్ఎస్), 27వ వార్డు ములుకల వినోద సాంబయ్య(కాంగ్రెస్), 28వ వార్డు జూలూరి రోజురాణి(బిజెపి), 29వ వార్డు వేముల సంధ్య సాంబయ్య(కాంగ్రెస్), 30వ వార్డు మాదాసి రవి(కాంగ్రెస్)లు గెలుపొందారు. అభ్యర్థులందరికి ఎన్నికల అధికారులు గెలుపొందినట్లు దృవీకరణ పత్రాలు అందజేశారు. ఇదిలా ఉండగా ఈ నెల 16న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరుగనుంది.




## ఓట్ల కౌంటింగ్‌ను పరిశీలించిన కలెక్టర్



నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన కౌంటింగ్ సెంటర్‌ను కలెక్టర్ సత్యశారద దేవి పరిశీలించారు. లెక్కింపు ప్రారంభంలోనే ఓటింగ్ సెంటర్లకు చేరుక్ను కలెక్టర్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. లెక్కింపు కేటాయించిన కౌంటర్ల ఏజెంట్లు, అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన బారీగేట్లను పరిశీలించి, అదేవిధంగా ఎన్నికల సిబ్బంది, పోలింగ్ సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేయించారు. ఎలాంటి తప్పులు జరగకుండా ఓట్ల లెక్కింపు చేపట్టాలని, ఎన్నికల నిబంధనల ప్రకారం పోలీసులు విధులు నిర్వహించాలని తెలిపారు.

## కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన స్టేట్ అబ్జర్వర్



నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను రాష్ట్ర పరిశీలకులు కే.శివకుమార్‌నాయుడు పరిశీలించారు. లెక్కింపు ఏర్పాటు చేసిన కౌంటర్ల కేటాయించిన సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా స్థానిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తగిన ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆయనతో పాటు ఆర్డీవో ఉమారాణి, కమీషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచందర్‌రెడ్డి ఉన్నారు.

## చెన్నారావుపేటలో కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ జైత్రయాత్ర కొనసాగించింది. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ ఆధ్వర్యంలో రాత్రి బాణా సంచాపేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకే కట్టుబడి పని చేస్తుందని అధ్యక్షుడు పేర్కొన్నారు. ప్రజలంతా ఎప్పుడు కాంగ్రెస్ వైపే ఉంటారనానరు. అభివృద్ధిని ఓర్వని బీఆర్ఎస్ పార్టీకి ఈ గెలుపు చెంప పెట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యూత్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంగమయ్యకు అడ్డ నామాల బహుకరణ

నల్లబెల్లి, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త



కోరిన కోరికలు తీర్చే జంగమయ్య ( రాజరాజేశ్వర స్వామికి ) దాతలు వెండితో తయారుచేసిన అర్ధనామాలను శుక్రవారం బహుకరించారు. నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం లో మూలవిరాట్ రాజరాజేశ్వర స్వామి తో పాటు మహాగణపతి, సుబ్రమణ్య స్వామి విగ్రహాలకు నల్లబెల్లి మండల కేంద్రంలో గతంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన సిరుప లింగమూర్తి ప్రమీల దంపతులు వెండి అడ్డ నామాలను సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతల కుటుంబ సభ్యులకు దేవాలయ చైర్మన్ గందె శ్రీనివాస్ గుప్తా. కమిటీ సభ్యులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా మురికి మనోహర్ రావు. దేవాలయ పూజారి పెందోట మురళీ మోహనా చారి. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో గందె వెంకటేశ్వర్లు. గోనెల నరహరి. సిరుప శ్రావణ్. తో పాటు వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నుండి నల్లబెల్లి మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయం తోపాటు గుండ్లపాడు రాజరాజేశ్వర స్వామి దేవాలయం మేడపల్లి శివాలయానికి ఉదయం నుండే భక్తులు పోటెత్తారు. ఆదివారం నాడు జరిగే మహాశివరాత్రి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## దీక్షకుంట్లలో శతాదిక వృద్ధురాలు మృతి

నెక్కొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండలంలోని దీక్షకుంట్ల గ్రామంలో బండారి మల్లమ్మ(101) అనే శతాదిక వృద్ధురాలు మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మేరా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులిదేవేందర్ ముదిరాజ్ అమ్మమ్మ అయినటువంటి మల్లమ్మ కొద్ది రోజులుగా వృద్ధాప్య సమస్యలతో బాదపడుతుందన్నారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం మృతిచెందిందన్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ముదిరాజ్ కుల పెద్దలు, ఎదరబోయిన యాకాంబ్రం, బండారి మల్లయ్య, చిరబోయిన కొమ్మాలు, అధ్యక్షులు చిరబోయిన సాంబయ్యలతో పాటు సంఘం డైరెక్టర్లు మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రైస్‌మిల్లులో బీహార్ కార్మికుడు మృతి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



బీహార్ కార్మికుడు రైస్‌మిల్లులో మృతిచెందిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో నెలకొంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రంలోని కళ్యాణ్‌చౌక్ ప్రాంతానికి చెందిన రాజేష్‌కుమార్ అనే యువకుడు గ్రామంలోని రైస్‌మిల్లులో గత కొద్ది రోజుల నుంచి కూలీగా పనిచేస్తున్నాడన్నారు. రోజు మాదిరిగానే గురువారం రాత్రి మిల్లులో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు బియ్యంలో పడిపోయాడన్నారు. స్థానికులు గమణించే సరికే అప్పటికే మృతిచెందాడన్నారు. వెంటనే ఆసుపత్రికి తరలించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. కాగా మృతుడి బందువులు రామోటర్‌బిందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**కాటారం మాంటిసోరి పాఠశాలలో ఖీఈకో ఫ్రెండ్లీఖీ వేడుకలు**

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, విద్యార్థి దశ నుంచే ప్రకృతి పట్ల మమకారం పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్రమల్ల రాజేందర్ పిలుపునిచ్చారు. ఆయన ఆదేశాల మేరకు కాటారం మండల కేంద్రంలోని మాంటిసోరి హై స్కూల్‌లో విద్యార్థులు పర్యావరణహిత (ఈకో ఫ్రెండ్లీ) కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలకు నీరు పోసి, వాటిని సంరక్షి స్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పర్యావరణం, అడవుల ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు గీసిన చిత్రపటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణకే పరిమితం కాకుండా, విద్యార్థులు కాటారం పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక వ్యాపార సంస్థలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల యజమానులను కలిసి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. భూమిని విషతుల్యం చేస్తున్న ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు లేదా పేపర్ బ్యాగులను వాడాలని వారు కోరారు. చిన్నారులు ఇంత చక్కగా పర్యావరణం గురించి అవగాహన కల్పించడం పట్ల స్థానికులు ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సునీష్, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్.ఎం. సునీష్ మాట్లాడుతూ.. భావి భారత పౌరులైన విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

## అనాథలైన చిన్నారులకు అండగా గారెపెల్లి గ్రామస్తులు

**రూ. 22,500 ఆర్థిక సాయం అందజేత**

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



కన్నవారిని కోల్పోయి అనాథలైన చిన్నారులకు గారెపెల్లి గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు మానవత్వాన్ని చాటుకున్నారు. జక్కు నర్సింలు కాలనీకి చెందిన జాడి హారిక, వివేక్ అనే చిన్నారులు గత కొన్ని రోజుల క్రితం తమ తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ చిన్నారుల పరిస్థితిని చూసి చలించిన స్థానికులు వారికి అండగా నిలిచారు.గ్రామంలోని సుమారు 29 మంది దాతలు (పెద్దలు, వ్యాపారస్తులు) కలిసి సేకరించిన రూ. 22,500/ నగదును ఆ చిన్నారులకు అందజేశారు. ఈ నగదు వారి తక్షణ అవసరాలకు మరియు భవిష్యత్తుకు కొంత మేర ఆసరాగా నిలుస్తుందని గ్రామస్తులు ఆకాంక్షి ంచారు.

**దాతలకు కృతజ్ఞతలు..:** ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ చిన్నారుల కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ చీమల రాజు, జాడి రాజేష్, కుమ్మరి క్రాంతి తదితరులు పాల్గొని చిన్నారులకు ధైర్యం చెప్పారు. సమాజంలో ఇలాంటి సేవా దృక్పథం ఉండటం అభినందనీయమని పలువురు కొనియాడారు. అదేవిధంగా సహకరించిన చీమల రాజును వార్డు సభ్యులు జాడీ రాజేష్, కుమ్మరి మల్లక్కలు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు.

## బేగంపేటలో నూతన అంగన్వాడి కేంద్రానికి శంకుస్థాపన

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో శుక్రవారం నూతన అంగన్వాడి కేంద్రానికి గ్రామ సర్పంచ్ మంతెన చంటి శంకుస్థాపన చేశారు.ఇది గ్రామంలో ఆరవ అంగన్వాడి సెంటర్ కావడం హర్షనీయమని చిన్నారుల సంక్షేమం, పోషకాహార కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామానికి నూతన అంగన్వాడి కేంద్రం నిర్మాణం జరగడం మా పదేళ్ల కల అని దీన్ని సహకారం చేసిన పంచాయతీ పాలకవర్గానికి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి, వార్డు సభ్యులు, అంగన్వాడీ సీడీపీఓ పుష్పలత, పీఆర్ఏఈ వరలక్ష్మి, అంగన్వాడి టీచర్ సుమతి, వీవో అధ్యక్షులు, ఏఎన్ఎం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రావిటీ కాలేజీ బ్రోచర్‌ను ఆవిష్కరించిన కాటారం సర్పంచ్ పంతకాని సడవలి

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



స్థానిక విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన గ్రావిటీ కాలేజీ నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన బ్రోచర్‌ను కాటారం సర్పంచ్ పంతకాని సడవలి శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేట్ విద్యాసంస్థల పాత్ర కీలకమని కొనియాడారు. గ్రావిటీ కాలేజీ యాజమాన్యం అత్యాధునిక సౌకర్యాలతో, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ డైరెక్టర్ చీమల వంశీ మాట్లాడుతూ..తమ కళాశాలలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక శిక్షణ తరగతులు, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు మరియు కాలేజీ ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ మరియు డైరెక్టర్ పిలుపునిచ్చారు.

## పలు అభివృద్ధి సంక్షేమం కోసం స్థలం కేటాయించాలని జిఎం కు వినతి

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని పన్నూరు గ్రామంలో పలు అభివృద్ధి సంక్షేమం కోసం స్థలం కేటాయించాలని సింగరేణి ఆర్ జి త్రీ జిఎం సుంకర మధుసూదన్ కు శుక్రవారం గ్రామ సర్పంచ్ చిందం మహేష్ వినతిపత్రం అందజేశారు.పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో 1986 సంవత్సరంలో సుమారు 420 ఎకరాల భూమిని సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకోవడం జరిగిందని, గ్రామ అభివృద్ధి మరియు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొంత భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గ్రామం లో ఫంక్షన్ హాల్ మహిళ సంక్షేమ భవనం నిర్మాణం కోసం భూమి లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ముఖ్యంగా గ్రామంలో వివాహాలు మరియు ఇతర శుభకార్యాలు నిర్వహించడానికి తగిన సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున ఫంక్షన్ హాల్ నిర్మాణం జరిగితే ప్రజలకు తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన ప్రవేశం అందుబాటులోకి వచ్చి ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అలాగే మహిళల కోసం సంక్షేమ భవనం నిర్మాణం జరిగితే స్వయం సహాయక సంఘాలు సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు అవగాహన సదస్సులు మహిళా అభివృద్ధికి సంబంధించిన తకార్యక్రమాలు నిర్వహించడానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని ఇది గ్రామ మహిళల సామాజిక ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని కావున పన్నూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థలం కేటాయించాలని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పరకాల నుండి గిద్దె ముత్తారం వరకు ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్ సౌకర్యం

**ప్రారంభించిన డిపో మేనేజర్ రాంప్రసాద్**

**హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

చిట్యాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



పరకాల నుండి మండలంలోని గిద్దె ముత్తారం గ్రామం వరకు ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ రాంప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సును శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరకాల డిపో మేనేజర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం చిట్యాల మండలం లోని గిద్దముత్తారం వరకు ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గిద్ద ముత్తారం నుండి టేకుమట్ల, చిట్యాల, చల్లగరిగ, రేగొండ, పరకాల నుండి హనుమకొండ వరకు వెళ్తుందని పేర్కొన్నారు. హనుమకొండ నుండి తిరిగి అదే దారిలో గిద్దె ముత్తారం వరకు చేరుకుంటుందని స్పష్టం చేశారు. ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సు సర్వీసులోనే వెళ్లాలని సూచించారు. ఆర్టీసీ బస్సు సర్వీసులోనే ప్రయాణం సురక్షి తం, సుఖవంతం, శుభప్రదం అని అన్నారు. ఎంతోకాలంగా ఎక్స్ ప్రెస్ బస్సు సౌకర్యం కోసం ఎదురుచూసిన మండల ప్రజల ఆకాంక్ష ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీస్ ప్రారంభంతో నెరవేరినట్లు అయింది. దీంతో మండల ప్రజలతోపాటు గిద్ద ముత్తారం సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు మూడు మండలాల్లో విద్యుత్ సౌకర్యానికి అంతరాయం

చిట్యాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



సబ్ స్టేషన్ పరిధిలోని చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల్లో శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని వినియోగదారులు గమనించాలని ఏడిఈ సుందర్ కుమార్ తెలిపారు. చిట్యాల మండల కేంద్రంలోని132 కే వి ఈ హెచ్ టి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల దృష్ట్యా మూడు మండలాల్లో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12: గంటల వరకు విద్యుత్ సరఫరాల్లో అంతరాయం కలగనుందని చెప్పారు. గృహ, వాణిజ్య, వ్యవసాయ ఇతర వినియోగదారులు గమనించారని ఏడి ఈ సుందర్ కుమార్ పేర్కొన్నారు.

## మంథని పట్టణ ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు

**పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా**

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో పట్టం కట్టడం పట్ల ఐటి మంత్రి శ్రీధర్ బాబు పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అభివృద్ధినీ మరింత వేగవంతంగా చేయడానికి ప్రజలు సహకరించారని అన్నారు. మంథని మున్సిపాలిటీ లో 13 వార్డులకు 11 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని అన్నారు . అభివృద్ధి అంటే మాటల్లో కాదని చేతుల్లో చూపెట్టాలని ఆయన అన్నారు. పట్టణ ప్రజలు మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీకి అప్పగించడంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి సహకరించిన పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మంథని పట్టణం అభివృద్ధిలో దూసుక వెళ్ళటం ఖాయం అన్నారు.

# నకిలీ సర్టిఫికెట్ల జారీపై విచారణ

**వార్త కథనానికి స్పందన**

**డిజిటల్ సైన్‌కీ దుర్వినియోగంపై**

**డిఎల్‌పిఓ ఆగ్రహం**

**బయ్యారం,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**

బయ్యారం మండలంలో సంచలనం సృష్టించిన పంచాయతీ కార్యదర్శుల డిజిటల్ కీ దుర్వినియోగంపై ఈ నెల 10న వార్త దినపత్రికలో ప్రచురించిన 'బయ్యారంలో డిజిటల్ సంతకం దందా' కథనానికి స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారులు విచారణ జరిపి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో శుక్రవారం జిల్లా పంచాయతీరాజ్ లెజిస్లేటివ్ అధికారి స్వరూప బయ్యారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ



కార్యదర్శుల డిజిటల్ సైన్ కి మిస్సింగ్ అయి అధికారుల అనుమతి లేకుండా 291తప్పుడు జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీపై ఇటీవల ఎంపిఓ పిర్యాదుతో ఈ నెల 4న పోలీస్ కేసు నమోదు తదితర విషయాలపై ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ చంద్రమోహన్‌తో సహా కంప్యూటర్ ఆపరేటర్లను, కార్యదర్శులను వివరాలు అడిగి తెలుసుకున్నట్లు డిఎల్‌పిఓ తెలిపారు. ఎంపిఓ ఆఫీస్‌లో రిజిస్టర్‌లను, డిజిటల్ సైన్ కి లను స్వాదీనపర్చుకొని వెళ్లినట్లు తెలిపారు. ఇర్సులాపురంలో 96, నామాలపాడు 159, చెరువు ముందు కొత్తగూడెం09, బాల్యతండా 08, 19తప్పుడు మరణ ధృవీకరణ పత్రాలు మొత్తం 291నకిలీ జనన, మరణ ధృవీకరణ పత్రాలు జారీ కావడంతో పంచాయతీ కార్యదర్శులతో, ఆపరేటర్లతో విడివిడిగా సమావేశమై డిజిటల్ సైన్ కీ మీ ప్రమేయం లేకుండా ఎలా దుర్వినియోగం జరిగిందని ప్రశ్నించినట్లు సమాచారం. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో జరిగిన సంఘటనను పరిశీలించి సమగ్ర నివేదిక కలెక్టర్‌కు నివేదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ జనన, మరణ ధృవపత్రాల జారీపై దోషులు ఎంతటి వారైనా చట్టపరంగా శిక్షించడం జరుగుతుందని విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందించనున్నట్లు తెలిపారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మహాశివరాత్రి జాతరకు 20ప్రత్యేక బస్సులు

**-డిపో మేనేజర్ కళ్యాణి**

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి జాతరకు మహబూబాబాద్ డిపో నుండి 20ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వి.కళ్యాణి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 15న ఆదివారం ఉదయం 6గంటల నుండి 16న ఉదయం 8గంటల వరకు బస్సులు నడుపనున్నట్లు తెలిపారు. ప్రత్యేక బస్సులో టికెట్ ధరలు పెద్దలకు రూ.30, పిల్లలకు రూ.20 గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులను తొర్రూరు బస్టాండ్ నుండి, రైల్వేస్టేషన్ ప్రాంతం నుండి, కురవి గేట్ నుండి నడుపడం జరుగుతుందన్నారు. ఇవే గాక ఖమ్మం, సూర్యాపేట రూట్‌లో నడిచే ప్రతి పల్లెవెలుగు బస్సు కూడా కురవి జాతర ప్రయాణికులను ఎక్కించుకొని నడుపడం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శ్రీనివాస కాలనీలో తీరిన తాగునీటి కష్టాలు

**బొప్పారంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు**

**కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



మండల పరిధిలోని చిదినేపల్లి గ్రామ పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలకవర్గం చొరవ చూపుతోంది. శుక్రవారం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీనివాస కాలనీ మరియు బొప్పారంలో పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చేపట్టారు.

**యుద్ధప్రతిపాదికన పైపులైన్ మరమ్మతులు..**

శ్రీనివాస కాలనీలోని వాటర్ ట్యాంక్ వద్ద గత కొంతకాలంగా పైపులైన్ లీకేజీ సమస్య వేధిస్తోంది. దీనివల్ల మిషన్ భగీరథ నీరు అందక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి మరియు కార్యదర్శి, తక్షణమే స్పందించి ప్రత్యేక చొరవతో పైపులైన్ రిపేరు పనులను పూర్తి చేయించారు. దీంతో కాలనీకి నీటి సరఫరా పునరుద్ధరించబడింది.

**పరిశుభ్రంగా బొప్పారం వీధులు..**

అదేవిధంగా బొప్పారం గ్రామంలో పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు. మురుగునీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందకుండా డ్రైనేజిలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులతో తొలగింపజేశారు. వీధుల్లో మురుగు నీరు నిలవకుండా డ్రైనేజీలను క్లీన్ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, యూత్ సభ్యులు మంతెన రాజ శ్రీను, మురుకుట్ల నవీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.

## మహాశివరాత్రి సందర్భంగా జాతరకు ముస్తాబైన వల్లాపురం మల్లికార్జున స్వామి దేవాలయం

**ముదిగొండ ప్రభాతవార్త**

ముదిగొండ మండలం వల్లాపురం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జాతరకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక పూజా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు జాతర వైభవంగా నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం, మహామంగళహారతి, జాగరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తుల కోసం తాగునీరు, ప్రసాదం, పార్కింగ్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాతర రోజుల్లో పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అన్ని విధాలా సన్నాహాలు పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థికి ఓటమి షాక్

**-ఓటమికి పక్కనున్న ఆ ముగ్గురే ప్రధాన కారణం**

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వెలువడిన ఫలితాల్లో 17వ వార్డు కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థి ఓటమి మూటగట్టుకున్నారు. అనేక హామిలు ఇచ్చి వార్డులో తనకు ఎదురులేదని తన విజయం ఖాయమైందంటు ప్రచారంలో దూసుకపోయిన అభ్యర్థికి ఫలితాలు భారీ షాక్ ఇచ్చాయి. తన ప్రక్కనున్న ఆ ముగ్గురి వలనే ఓట్లు పడలేదని వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు. బాలు చౌహాన్ ఇతర ప్రాంతం నుండి వచ్చి పోటీలో నిలబడడమే కాకుండా ఇతర ప్రాంతాల నుండి నాయకులను తీసుకొచ్చి వారు చెప్పిందే వేదంగా భావించి వారిని పూర్తిగా నమ్మి ఆ ముగ్గురితో ప్రచారాన్ని నడిపించడంతో వారి తీరును వార్డు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో బాలుచౌహాన్‌కు ఓటమి తప్పలేదు. నమ్మిన బంట్లు తనను మోసం చేశారనే విషయం మున్సిపాలిటిలో చర్చనీయాంశంగా మారింది.

**-అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలు:** 17వ వార్డులో ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న జననేతగా పేరున్న యాళ్ల మురళీధర్ రెడ్డి తన అనుచరుడైన నరేష్‌కి బీఆర్ఎస్ టికెట్ ఇప్పించి తన విజయంలో కీలకపాత్ర పోషించాడని పలువురు వార్డు ప్రజలు కొనియాడుతున్నారు. తానే అభ్యర్థిగా ప్రచారంలో దూసుకపోయి స్థానిక నేతకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునివ్వడంతో యాళ్ల మురళీధర్ రెడ్డి మాటలను బలంగా నమ్మిన ఓటర్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికే పట్టం కట్టి భారీ మెజార్టీతో గెలిపించారు. యాళ్ల మురళీధర్‌రెడ్డితో వార్డులోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుడమే ఈ విజయానికి కారణమైందని వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఎఫ్1 హైబ్రిడ్ మిరప ఈశ్వర్-19మిర్చి రకం పంట పరిశీలన

**గార్ల,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**



అధిక దిగుబడి, అత్యధిక రాబడి ఇచ్చే హైబ్రిడ్ మిరప సన్నరకం కలిగిన కార్తికేయ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎఫ్1 హైబ్రిడ్ మిరప ఈశ్వర్-19 మిర్చి రకాన్ని రైతులు వాడి అధిక దిగుబడులు సాదించాలని న్యూ శ్రీకృష్ణ ఎంటర్ ప్రైజెస్ డీలర్ లింగాల ఉమేష్ అన్నారు. మండలంలోని పుల్లూరు గ్రామంలో కార్తికేయ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఎఫ్1 హైబ్రిడ్ మిరప ఈశ్వర్-19మర్చి రకం పంటలు వేసిన రైతు కుక్కల పుల్లయ్య మిర్చి తోటను శుక్రవారం రైతులతో కలసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ ముదురు ఎరుపు రంగులో ఉండి అధిక ఘాటు కలిగి, ఆయిల్ శాతం ఎక్కువ, మొక్కలు, కొమ్మలు దృఢంగా వ్యాపించే ఈ రకం ఏకరానికి 30క్వింటాలు దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని, ఈ రకం విత్తనం కాయ సైజు ఎరుపు రంగు కలిగి ఉండి ఇక్కడ నేలలకు చాలా అనువుగా ఉంటుందని ఇప్పుడు ఉన్న వాతావరణ పరిస్థితిని, నల్లిని తట్టుకొని కాపు బాగా వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంకు చెందిన నాగ మహేశ్వర ఎంటర్ ప్రైజేస్ నుండి లింగాల మహేష్, బుర్ర భాస్కర్, గణేష్, మండల చుట్టు పక్కల గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## త్రినేత్ర ఫౌండేషన్ (ఎన్జీఓ) హెల్త్ క్యాంపు కు భారీ స్పందన

**బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 13.**



బయ్యారం గ్రామ పంచాయితీలో త్రినేత్ర ఫౌండేషన్, శంకరా కంటి ఆసుపత్రి కలిసి ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు .ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ మాట్లాడుతు బయ్యారం గ్రామ పంచాయితిని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని, మధ్య తరగతి కుటుంబాలలో ఉన్న ప్రతి ఒక్కరికి కేంద్రం, రాష్ట్ర పథకాలు అందజేస్తామని, బయ్యారంలో రానున్నా రోజుల్లో నిరుద్యోగమనేది ఉండబోదని అన్నారు. అంతేకాకుండ రైతులకు మరిన్నీ సౌకార్యాలు అందేవిదంగా అన్ని పథకాలు అమలుకోసం కృషి చేస్తామని, ఆడబిడ్డలకు, ఒంటరి మహిళలకు ఉపాధి కల్పించాలని, సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్ ను నిర్మాణం చేస్తానని అన్నారు. గ్రామంలో విద్యార్థులకు అవసరమైన హైటెక్ గ్రంథాలయం, ఇంటర్నెట్ సెంటర్ నిర్మాణం చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు ప్రిపరేషన్ అయ్యే విద్యార్థులకు బయ్యారంలో ఆధునిక కోచింగ్ సెంటర్ ను నిర్మించడానికి గ్రామ పౌరుల సాకారంతో మాత్రమే అవుతుందని ప్రజలు మా పాలక వర్గానికి అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. డాక్టర్ జక్కుల శోభన్ బాబువైద్య సిబ్బంది, ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా, వార్డు సభ్యురాలు, పెద్దినేని శాంత, వెంకటేశ్వరరావు, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దిని వెంకటేశ్వర్లు, నందగిరి వెంకటేశ్వర్లు, రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరు సూర్యనారాయణ, తగిర వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలి

**కేజీబీవీ ప్రత్యేకాధికారిణి జి. స్వప్న**

**ముత్తారం, ప్రభాతవార్త:**

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు బాటలు వేసుకోవాలని కేజీబీవీ ప్రత్యేకాధికారిణి జి. స్వప్న సూచించారు. ముత్తారం కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల ప్రత్యేకాధికారిణి జి. స్వప్న జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులు కష్టపడి చదివి తమ కలలను నిజం చేసుకోవాలన్నారు. సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థినులకు పరీక్షల ప్రిపరేషన్‌పై పలు సూచనలు చేశారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల చేస్తున్న కృషిని తల్లిదండ్రులు కొనియాడారు.

# తొర్రూరు మున్సిపాలిటీపై ఎగిరిన గులాబీ జెండా...

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి షాక్,...**

**విజయం కోసం కష్టపడిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు....**

*తొర్రూరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*





తొర్రూర్ మున్సిపాలిటీ పై విజయకేతనం ఎగురవేయడం లక్ష్యంగా ఎర్రబెల్లి చేసిన ప్రయత్నం ఫలించింది ఫలితంగా తోరూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. మొత్తం 16 వార్డులకు గాను 9 వార్డులను కైవసం చేసుకొని ఘన విజయాన్ని సొంతం చేసుకుంది ఈ విజయంతో పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఆయా నియోజకవర్గంలోని స్థానిక నాయకత్వానికి రాజకీయంగా ఇది ఒక వ్యక్తి యొక్క సామర్థ్యాన్ని అభిప్రాయాన్ని రుజువు చేసే కఠినమైన పరీక్షలా మారాయి ప్రతి మున్సిపాలిటీలోనూ స్థానిక ఎమ్మెల్యే గత ఎన్నికల్లో వారి పైన పోటీ చేసి ఓటమిపాలైన ఎమ్మెల్యేల మధ్య ఓరావూరిగా పోరు సాగింది నువ్వా నేనా అన్నట్టు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గం ఎర్రబెల్లి దయాకర్ రావుని ఓడించి నియోజకవర్గ ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి గెలిచి సంచలనం సృష్టించారు. ఇక అప్పటినుండి మళ్ళీ పాలకుర్తి నియోజకవర్గంలో సత్తా చాటాలని నిరీక్షి స్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మున్సిపల్ ఎన్నికలు అందుకు కావలసిన ఉత్సాహాన్ని ఇచ్చాయి మున్సిపల్ ఎన్నికల



ప్రచారాన్ని హోరత్తించిన ఎర్రబెల్లి. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ ని కూడా పిలిపించి పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించారు....విజయంతో ఎర్రబెల్లి డాన్స్.... ఈ విజయాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తలతో డాన్సులు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. తొర్రూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది అని భావించిన ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి కి ఊహించని భారీ షాక్ తో కంగుతిన్నారు...మున్సిపల్ ఫలితాల్లో నువ్వా నేనా?....ప్రస్తుత ఎన్నికల ఫలితాలు వెలిబడుతున్న వేల స్థానిక బలం ఎవరికి ఉంది అన్నది ఈ ఎన్నికల ఫలితాలు చెబుతున్నట్టుగా భావిస్తున్నారు గత అసెంబ్లీ ఎన్నికలలో పాలకుర్తి నియోజకవర్గం చాలా కీలకంగా అందరి దృష్టిని ఆకర్షించింది పాలకుర్తి నియోజకవర్గం నుండి సీనియర్ నాయకుడైన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పోటీ చేయగా ఆయన పైన యంగ్ పొలిటిషన్ ఎన్నారై ఝాన్సీ రెడ్డి కోడలు యశస్విని రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారు ప్రస్తుతం ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు నువ్వా నేనా అన్నట్టుగా సాగిన చివరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యూహం ఫలించింది....



## మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి.

*శాయంపేట,ఫిబ్రవరి 13,(ప్రభాతవార్త)*

శాయంపేట మండల కేంద్రంలోని ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన అతి పురాతన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం ఆవరణలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 15వ తేదీ (ఆదివారం) ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. రాత్రి 9:30 గంటలకు శివపార్వతుల



కళ్యాణం ఘనంగా జరుగుతుంది. అనంతరం రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ నిర్వహించి, శివపార్వతుల పంచలోహ విగ్రహాల ఊరేగింపు చేపడతారు. ఈ మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులవ్వాలని చైర్మన్ సామల బిక్షపతి కోరారు.

# చెత్త కుప్పగా మారిన చిన్న నాగారం చెరువు

### దుర్వాసనతో ప్రజల అవస్థలు..

### పట్టించుకోని అధికారులు

*ఇనుగుర్తి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

గ్రామస్తుల దాహార్తిని తీర్చి, పశువులకు నీడను ఇచ్చే చెరువు ఇప్పుడు రోగాలకు నిలయంగా మారింది. చిన్న నాగారం గ్రామంలోని ప్రధాన చెరువు ప్రస్తుతం చెత్తాచెదారం, కుళ్ళిన పదార్థాలతో నిండిపోయి కంపు కొడుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, వాడేసిన కవర్లు, కుళ్ళిపోయిన కూరగాయలు, చికెన్ షాపులో వ్యర్థాలను నేరుగా చెరువు గట్టుపైనే వేస్తుండటంతో ఆ ప్రాంతమంతా దుర్గంధభరితంగా మారింది. ఇటీవలే గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్తులందరూ ఎంతో వైభవంగా జరుపుకున్నారు. అయితే, ఆలయం వద్ద వెలువడిన వ్యర్థాలను, పూజా సామగ్రిని పద్ధతి ప్రకారం తొలగించకుండా, గుడికి అతి సమీపంలో ఉన్న చెరువు గట్టుపైనే పడేశారు. దీంతో ఇప్పటికే పేరుకుపోయిన చెత్తకు ఇది తోడై, పరిస్థితి మరింత విషమించింది. చెరువు గట్టుపై పేరుకుపోయిన ఈ చెత్త కారణంగా దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆ మార్గంలో ప్రయాణించే వారు అసౌకర్యంగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది ఇలాగే కొనసాగితే.. పరిసర ప్రాంతాల ప్రజలకు అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పశువులు అదే చెరువులో నీరు తాగుతుంటాయి. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు, కుళ్ళిన పదార్థాల వల్ల నీరు విషతుల్యంగా మారి, మూగజీవాలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.

**చెరువుని శుభ్రం చేసి, చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలి**

చెరువు గట్టు ప్రాంతమంతా చెత్తా చెదారంతో నిండిపోయింది.. వర్షాలు పడితే ఈ చెత్త అంతా నీటిలోకి వెళ్తుంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి చెత్తను తొలగించి, బ్లీచింగ్ చల్లించి ఆ ప్రాంతాన్ని శుభ్రపరచాలి" వెంటనే చెత్తను తొలగించి, భవిష్యత్తులో అక్కడ చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. గ్రామాభివృద్ధి అంటే కేవలం పండుగలు చేసుకోవడం మాత్రమే కాదు, పర్యావరణాన్ని కాపాడుకోవడం కూడా అని అధికారులు గుర్తించాలని, తగు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయితీ సర్పంచ్, పాలకవర్గానికి ప్రజలు, యువకులు సోషల్ మీడియాలో పోస్టుల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.



# తొర్రూరు వార్త

## డీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా యుగంధర్, రమేష్

*ఇనుగుర్తి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) ఇనుగుర్తి మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నికల ప్రధాన అధికారి మండల రాజు, ఎన్నికల పరిశీలకులు మద్ది మాధవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా పి. యుగంధర్, ఉపాధ్యక్షులుగా రాజసులోచన, ప్రధాన కార్యదర్శిగా ఆడేపు రమేష్, కార్యదర్శులుగా ఎండి మహమూద్, సాయికుమార్, సాగర్, జిల్లా కౌన్సిలర్‌గా మాధవ్, కమిటీ సభ్యుడిగా పి. ఉత్తేజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు యుగంధర్, ఎన్నికల అధికారి మండల రాజు, పరిశీలకులు మద్ది మాధవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్సి నివేదికను ప్రకటించి, వెంటనే అమలు చేయాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారని, అందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేసి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో చైతన్యవంతమైన నిర్ణయం తీసుకున్న ప్రజలు.

**బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా అహంకారం తగ్గించుకోవాలి.**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి.**

*శాయంపేట,ఫిబ్రవరి 13,(ప్రభాతవార్త)*

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతమైన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఇందుకుగాను శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు రంగులు చల్లుకొని బాణసంచ కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. నిజాయితీతో కూడిన ప్రజాపాలన ముందు ప్రతిపక్ష పార్టీల కుట్రలు తేటతెల్లమయ్యాయి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాలన మెచ్చిన భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా అహంకారం తగ్గించుకుని, మంచి సలహాలు ఇస్తూ అభివృద్ధికి కలిసి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారేపల్లి రవీందర్, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, చిందం రవి, నిమ్మల రమేష్, కృష్ణమూర్తి, మస్కె కుమారస్వామి, తిరుపతి, సుధాకర్, రఫీ, రాజకుమార్, శంకరాచారి, వీరన్న మార్కండేయ, వరదరాజు ,కట్టయ్య, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయలైన విద్యార్థులు

*కొత్తగూడ, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త*

మండల కేంద్రంలోని బాయ్స్ స్పోర్ట్స్ స్కూల్ లో స్వయం పరిపాలన



దినోత్సవాన్ని ఇంచార్జీ హెచ్ఎం సువర్ణపాక సుబ్బారావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఉపాధ్యాయుల పాత్రలో ప్రతిభను కనబరచిన విద్యార్థులకు వి. శివుడు మొదటి బహుమతి, ఈ. సందీప్ ద్వితీయ బహుమతి, యం శివశంకర్ తృతీయబహుమతిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరస్వామి,రేగ పాపయ్య, మంగీలాల్, రాజమ్మ, శ్రీనివాస్,డి పాపయ్య, కొమ్మక్క ,సారయ్య, స్వరూప, విజయలక్ష్మి ్ర, రాజేందర్, విజయ్, కోచ్ ధనంజి పాల్గొన్నారు.

## న్యూడెమోక్రసి పెద్ద చంద్రన్న పార్టీ లో కొనసాగుతాం..

*కొత్తగూడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

పాకాల కొత్తగూడ సీపీఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంసీపీఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ!!!వై కె!!!పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడు, మరియు అఖిల భారత కార్మిక సంఘం సమాఖ్య ఐ ఎఫ్ టీ యు జిల్లా సహాయ కార్యదర్శి కొత్తగూడ, గంగారం ఏరియా కమిటీ



కార్యదర్శి పసునూరి రాయమల్లు నాయకత్వంలో పార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలు, నాయకులు అయిన కాసర్ల లక్ష్మయ్య, చల్లా మహేందర్, ఈక ప్రమీల తదితరులు సీపీఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీ లో కొనసాగుతామని చేరారు. 2013 లో పార్టీ చీలిన సందర్భంలో ఈ పార్టీ లో ఉన్నామని, 2024 లో సాదినేని, చిట్టి పాటీ లాతో ముఠాగా ఏర్పడి వై కె!!!గ్రూప్ లో చేరిన సందర్భంలో వారితో వెళ్లామని రాజకీయ, సిద్ధాంత, నిర్మాణ సమస్యలతో కొట్టు మిట్టాడుతూ గ్రూప్ రాజకీయాలతో ప్రజల, కార్యకర్తల సమస్యలు పట్టించుకునే స్థితిలో ఆ పార్టీ లేనందున తిరిగి సీపీఐ (ఎం ఎల్ )న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీ లో కొనసాగుతామని ప్రకటించారు. సీపీఐ (ఎం ఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు గోపన్న పార్టీ కండువలు వేసి పార్టీ లోకి సాధార్నణగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం ఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు సిద్ద బోయిన జీవన్, జిట్టా బోయిన రామ చంద్రు, వల్లపు సాంబ రాజు తదితరలు పాల్గొన్నారు.

## గంగారంలో పశు వైద్య శిబిరం

*గంగారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

గంగారంలో శుక్రవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక పశువైద్యాధికారి వి నరేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దూడలకు ప్రతినెల నట్టల మందు 6 నెలల వయసు వరకు త్రాగించాలని, ఆడ దూడలు పుట్టే సెక్స్ సార్టెడ్ సెమెన్ అందుబాటులో ఉందని,దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసువాలని సూచించారు.ఈ శిబిరంలో పశువులకు చికిత్సలు చేసి దూడలకు నట్టల నివారణ ఖనిజా లవనాల మందులు గర్భ కోశా సుడి నిర్ధారణ పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందుల పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎండి జహంగీర్, గ్రామ సర్పంచ్ జెజ్జరి రాము, గోపాలమిత్రులు ఎస్.రవికుమార్, చినూరి. వెంకటేశ్వర్లు,ఎల్ ఎస్ ఏ లు అనిల్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

*గంగారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

గంగారం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. అనంతరం నైపుణ్యతను ప్రదర్శించిన



విద్యార్థుల కు ఆ పాఠశాల హెచ్ ఎం కల్తీ కాంతారావు బహుమతులు అందజేశారు.హైస్కూల్ స్థాయిలో ప్రథమ బహుమతి సి హెచ్, శివగంగ,ద్వితీయ బహుమతి ఇ ఐశ్వర్య,ప్రాథమిక స్థాయి లో ప్రథమ బహుమతి పి ఉదయశ్రీ,ద్వితీయ బహుమతి పి ఇందు, నాన్ టీచింగ్ స్థాయిలో ప్రథమ బహుమతి టి నందిని,ద్వితీయ బహుమతి ఇ అంకిత,అధికారుల స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు డి రమ్య, సి హెచ్,ఏంజెల్ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు ముడిగ రామచందర్, చుంచ శ్రీనివాస్, బర్ల రవి, డిప్యూటీ వార్డెన్ పాపారావు, యస్ యాకలక్ష్మి ్ర , యం రమేష్, ఆర్ రమేష్, ఇ క్రిష్ణయ్య ,జి యాకలక్ష్మి ్ర, డి సాంబయ్య, యం వీరాస్వామి, బండ సమ్మయ్య, యం సుధాకర్, పి, ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.

## కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో ఉత్కంఠ పోరు...

**తెలంగాణ రాష్ట్రంలోనే హంగుగ ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నిక.....**

*కేసముద్రం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త....*

.కేసముద్రం నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ ఎన్నికల్లో 16 వార్డులలో కౌన్సిలర్ గా పోటీ చేసిన అభ్యర్థులు కాంగ్రెస్ నుండి 8 స్థానాలు,బిఆర్ఎస్ నుండి 8 స్థానాలు కైవసం చేసుకున్నాయి. ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోనే కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలు నువ్వా నేనా అన్నట్టుగా ఉత్కటబరితంగా జరిగిన మున్సిపాలిటీ సమరంలో అంగుగా ఏర్పడ్డాయి. కాగావిజేతలుగా నిలిచిన...1వ వార్డు జాటోత్ సుజాత హరీష్ (బిఆర్ఎస్)ఓట్లు 582, 2వ వార్డు బానోత్ సునీత వెంకన్న (కాంగ్రెస్) ఓట్లు 397,3వ వార్డు దారావత్ కిషోర్ నాయక్ (కాంగ్రెస్)ఓట్లు 445,4వ వార్డు దూడపాక కృష్ణ (బిఆర్ఎస్)ఓట్లు 465,5వ వార్డు పురం రాజమణి రమేష్ (బిఆర్ఎస్)ఓట్లు 519,6వ వార్డు పాయిరాల శరత్ (బిఆర్ఎస్)ఓట్లు 435,7వ వార్డు రావుల వినయ్ రెడ్డి (బిఆర్ఎస్)ఓట్లు 551,8వ వార్డు కనుకుల సుభద్ర రాంబాబు ( కాంగ్రెస్)ఓట్లు 426, 9వ వార్డు వేముల



భారతి శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్)ఓట్లు 480,10వ వార్డు మేకల శారద సురేష్ (బిఆర్ఎస్)ఓట్లు 468,11వ వార్డు ఆగే రాము (బిఆర్ఎస్)ఓట్లు 650,12వ వార్డు తరాల వీరేష్ (కాంగ్రెస్)ఓట్లు 383,13వ వార్డు డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు (కాంగ్రెస్ )443,14వ వార్డు బానోత్ అరుణకుమారి దేవేందర్ (బిఆర్ఎస్)ఓట్లు 356,15వ వార్డు బానోత్ విజయ బద్య ( కాంగ్రెస్)ఓట్లు 582,16వ వార్డు వల్లందాస్ ఉమా రవి (కాంగ్రెస్)ఓట్లు 434 వచ్చినాయి మొత్తం కాంగ్రెస్ 08 స్థానాలు,బిఆర్ఎస్.08 స్థానాలు 16 వార్డులలో గెలుపొందారు. ఈనెల 16వ తారీకు ఇరుపార్టీలు మధ్య విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే




## హైస్కూల్ లో ఆంగ్ల భాష దినోత్సవం

*గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

గూడూరు లోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆంగ్లభాష



దినోత్సవాన్ని జరుపుకున్నారు. సరోజినీ నాయుడు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే ను పురస్కరించుకొని 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులతో కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సత్యనారాయణ, ఆంగ్ల ఉపాధ్యాయులు ఎం శరత్ బాబు, గుర్రాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంగ్ల భాష ప్రాధాన్యతను, నిత్యజీవితంలో దాని ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పార్ట్స్ ఆఫ్ స్పీచ్ రోల్ ప్లే, కన్వర్జేషన్, పోయెమ్స్, డ్రామా మొదలైనవి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు

*గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గూడూరులోని సనాతన శివాలయంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలు శుక్రవారం



నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. వేకువ జామునే సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభించి ఆలయ యాగశాలలో గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసనం, అఖండ జ్యోతి ప్రజ్వలన, రక్షాబంధనం, అంకురార్పణ, లింగభద్ర మండల పూజలు, అగ్ని ప్రతిష్టాపన, గణపతి, రుద్ర హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహా నైవేద్యం, మంగళహారతి, మంత్రపుష్పం సమర్పించారు. శుక్రవారం ఏకాదశి తిథి పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో సహస్ర లింగార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. తొలినాటి వేడుకల్లో ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శివాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి పండుగ శోభను తెచ్చారు.

## సిఎల్ఎఫ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆర్థిక శిక్షణ కార్యక్రమం

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 13*

రాయపర్తి మండలము కాట్రపల్లి గ్రామంలో వర్ధన్నపేట సి ఎఫ్ ఎల్ సెంటర్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ( నీలిజూ) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయపర్తి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్, సత్యనారాయణ సార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎస్బిఐ మేనేజర్ సత్యనారాయణ సార్ మాట్లాడుతూ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కేవైసీని అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కేవైసీ పూర్తయితే ఖాతా యాక్టివ్ గా ఉండి ప్రభుత్వ సబ్సిడీలు మరియు వివిధ సంక్షేమ పథకాలు లబ్ధి నేరుగా ఖాతాలో జమవుతుందని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట సిఫ్ఎల్ కౌన్సిలర్ కమలాకర్ మాట్లాడుతూ కేవైసీ అప్డేట్ తో పాటు అనవసరమైన లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్త గా ఉండాలని, ఎవరు కూడా మనీ మ్యూల్ బారిన ఉండాలని కూడా సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో , గ్రామ సర్పంచ్ మరియు గ్రామ కార్యదర్శి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

**-మానుకోటలో ఏ పార్టీకి దక్కని మ్యాజిక్ ఫిగర్**

**-కీలకంగా మారిన స్వతంత్ర అభ్యర్థులు**

**-స్వతంత్రులు ఎవరికి మద్దతు ఇస్తే వారిదే చైర్మన్ పీఠం**



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ శుక్రవారం ముగిసింది. ఏ పార్టీకి సరైన మెజార్టీ రాకపోవడంతో మానుకోట మున్సిపాలిటీలో హంగ్ ఏర్పడింది. కౌంటింగ్‌లో వెలువడ్డ ఫలితాల్లో 36వార్డులకు గాను కాంగ్రెస్-13, బీఆర్ఎస్-11, సిపిఐ-3, సిపియం-3, బీజేపీ-1, స్వతంత్రులు-5 విజయం సాధించారు. ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ దక్కకపోవడంతో స్వతంత్ర పార్టీల అభ్యర్థులపై ఆధారపడాల్సి వచ్చింది.

**-స్థానికతకు మొగ్గుచూపిన 17వ వార్డు ఓటర్లు:**

కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిని 17వ వార్డులో పోటీలో దించగా బీఆర్ఎస్ నుండి సీనియర్ నాయకులు యాళ్ల మురళిధర్‌రెడ్డి బీఆర్ఎస్‌కు చెందిన నరేష్‌ను బరిలో దించారు. దీంతో అక్కడ గట్టి పోటీ నెలకొంది. ఇద్దరు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేసినా కాంగ్రెస్ అభ్యర్థి స్థానిక వ్యక్తి కాకపోవడంతో స్థానిక అభ్యర్థి అయిన బీఆర్ఎస్ అభ్యర్థి నరేష్‌కు ఓటర్లు పట్టం కట్టారు. బీఆర్ఎస్ చేతిలో కాంగ్రెస్ అభ్యర్థి 372ఓట్ల తేడాతో ఓటమి పాలైయ్యాడు. దీంతో డబ్బు కన్నా స్థానికతకే ప్రజలు మొగ్గుచూపారని పలువురు అంటున్నారు.

**-చైర్మన్ పీఠంపై ఉత్కంఠ:**

మున్సిపాలిటి ఎన్నికల్లో మొత్తం 36వ వార్డులకు గాను మ్యాజిక్ ఫిగర్ 19కావడంతో ఏ పార్టీకి సరైన మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో చైర్మన్ పీఠంపై ఉత్కంఠ నెలకొంది. అయితే బీజేపీ పార్టీకి చెందిన అభ్యర్థి చైర్మన్ ఎంపికలో కీలకంగా మారనున్నట్లు సమాచారం. ఇరు పార్టీలు స్వతంత్ర్య అభ్యర్థులను తమ వైపు తిప్పుకోవడంలో నిమగ్నమైయ్యారు. అధికార కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని తమ ఖాతాలో వేసుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే తన కుమార్తెను 20వ వార్డులో నిలబెట్టగా అక్కడ ఆమె విజయం సాధించింది. తన ప్రత్యర్థిపై 190 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. తన కుమార్తెకు చైర్మన్ పదవి ఇవ్వాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే స్వతంత్ర్య అభ్యర్థులు ఎవరి వైపు మొగ్గ చూపితే వారినే చైర్మన్ పీఠం వరించనుంది.

సిపిఎం పార్టీ కాంగ్రెస్ మద్ధతుతో ఐదు స్థానాలో పోటీ చేయగా మూడు వార్డుల్లో విజయం సాధించింది. ఈ మూడు స్థానాలు కాంగ్రెస్ పార్టీకి మద్ధతు తెలుపనుంది. అదేవిధంగా సిపిఐ పార్టీ బీఆర్ఎస్ మద్ధతుతో మూడు స్థానాలు గెల్చుకోవడంతో వారు బీఆర్ఎస్‌కు మద్ధతు తెలుపనున్నారు.

మున్సిపల్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ఆఫిషియో ఓట్లు కీలకంగా మరనున్నాయి. ఇటు కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే, ఎంపి ఓట్లు, అటు బీఆర్ఎస్‌కు ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యుడు ఓట్లు ఇరు పార్టీలకు కీలకంగా మారనున్నాయి. కేసముద్రం మున్సిపాలిటిలో వార్డులు సమానంగా రావడంతో ఎక్స్ఆఫిషియో సభ్యులు ఎక్కడ ఓటు వేస్తారో వేచి చూడాల్సిందే. చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందో తెలియాలంటే ఈ నెల 16 వరకు వేచి చూడాల్సిందే.

ఇటు ఎమ్మెల్యే అటు మాజీ ఎమ్మెల్యే ఇరు పార్టీలు స్వతంత్ర అభ్యర్థులతో పాటు తమ పార్టీలకు చెందిన వారిని క్యాంపు కార్యాలయానికి ఇరు పార్టీలు తరలించినట్లు సమాచారం.

**-తొపులాట:**

కౌంటింగ్ పూర్తి అయ్యే దశలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య కొంత తొపులాట జరిగింది. అదే సమయంలో ఎమ్మెల్యే రావడంతో ఎమ్మెల్యే గోబ్యాక్ అంటు నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ గో బ్యాక్ అంటు నినాదాలు చేశారు. అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకొని గొడవ పెద్దది కాకముందే ఇరు వర్గాలను వేరువేరు మార్గాల గుండా పంపించారు.

**-జిల్లాలోని ఐదు మున్సిపాలిటిల ఫలితాలు:**

1. మహబూబాబాద్ కాంగ్రెస్-13, బీఆర్ఎస్-11 ,బీజెపి-1,సిపిఐ-3, సిపియం-3, స్వతంత్రులు-5
2. కేసముద్రంలో కాంగ్రెస్-8, బీఆర్ఎస్‌కు-8
3. డోర్నకల్‌లో కాంగ్రెస్-11, బీఆర్ఎస్-4
4. మరిపెడలో బీఆర్ఎస్-5, కాంగ్రెస్-9, స్వతంత్రులు-1
5. తొర్రూరులో బీఆర్ఎస్-9, కాంగ్రెస్-7

# భూపాలపల్లి మున్సిపాలిటి హస్తగతం

**భూపాలపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి హస్తగతం అయింది. మున్సిపాలిటి పరిధిలో 30 వార్డులుండగా అందులో 16 మంది కాంగ్రేస్, 10 మంది బిఆర్ఎస్, ఇద్దరు బీజేపీ, ఒకరు సీపీఐ, ఇండిపెండెంట్ ఒకరు గెలుపొందటం జరిగింది. ఈనెల 11న 30 వార్డులకు ఎన్నిక నిర్వహించగా శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగింది. ఉత్కంఠగా సాగిన ఎన్నికల లెక్కింపు అనంతరం మున్సిపాలిటిలో మెజార్టీ స్థానాలను కాంగ్రేస్ దక్కించుకుంది. 16 స్థానాలను గెలుచుకుని చైర్మన్, వైస్ చైర్మన్ పీఠంను దక్కించుకోనున్నది.

**వార్డుల వారీగా గెలుపొందిన అభ్యర్థులు**

1వ వార్డు బౌతు శోభ రాజేష్ (కాంగ్రేస్)
2వ వార్డు బుర్ర కోంరయ్య (కాంగ్రేస్)
3వ వార్డు ఎరవెల్లి జగపతి (కాంగ్రేస్)
4వ వార్డు కన్నం యుగదీశ్వర్ (బీజేపీ)
5వ వార్డు కట్ల పూర్ణచందర్ (బిఆర్ఎస్)
6వ వార్డు ఎరుకల రేణుక గణపతి (బిజేపీ)
7వ వార్డు రత్నం సుమాంజలి (బిఆర్ఎస్)
8వ వార్డు బెజ్జల శ్యామల (బిఆర్ఎస్)
9వ వార్డు అప్పం కిషన్ (కాంగ్రేస్)
10వ వార్డు పుల్లూరి మంజుల మాదవరావు (కాంగ్రేస్)
11వ వార్డు మోతే రాజు (బిఆర్ఎస్)
12వ వార్డు బొంతల సతీష్‌కుమార్ (బిఆర్ఎస్)
13వ వార్డు బడితెల వెంకటస్వామి (కాంగ్రేస్)
14వ వార్డు మాకోటి శ్వేత ప్రభాకర్ (కాంగ్రేస్)
15వ వార్డు అంబాల శ్రీనివాస్ (కాంగ్రేస్)
16వ వార్డు జ్యోతుల మంజుల (బిఆర్ఎస్)
17వ వార్డు బీర్తి కమలమదునయ్య (కాంగ్రేస్)
18వ వార్డు ముంత సహదేవ్ (కాంగ్రేస్)
19వ వార్డు కురిమిళ్ల శ్రీనివాస్ (కాంగ్రేస్)
20వ వార్డు ఇస్లావత్ రాజు నాయక్ (కాంగ్రేస్)
21వ వార్డు ధరావత్ శారద సమ్మయ్య (కాంగ్రేస్)
22వ వార్డు బుర్ర రమాదేవి సదానందం (బిఆర్ఎస్)
23వ వార్డు బండం రాజేశ్వరి (స్వతంత్ర్య)
24వ వార్డు వేముల జ్యోతి శ్రీకాంత్ (సీపీఐ)
25వ వార్డు పొనగంటి మేఘన శ్రీనివాస్ (కాంగ్రేస్)
26వ వార్డు ఒరుగంటి రాధ ఐలయ్య(కాంగ్రేస్)
27వ వార్డు వాసాల ఈశ్వరమ్మ (బిఆర్ఎస్)
28వ వార్డు బోగం నరేందర్ (బిఆర్ఎస్)
29వ వార్డు గండ్ర హరీష్‌రెడ్డి (బిఆర్ఎస్)
30వ వార్డు బొడ్డు అశోక్(కాంగ్రేస్)

**భూపాలపల్లి మున్సిపాలిటిలో ఏవరికి ఎన్ని ఓట్లు**

1వ వార్డు లో 1632 ఓట్లు ఉండగా 1404 ఓట్లు పోలవగా అందులో 1385 ఓట్లు చెల్లాయి. అందులో బౌతు శోభ రాజేష్ (కాంగ్రేస్)కు 862, సెగ్గెం వెంకటరాణి (బిఆర్ఎస్) 473 ఓట్లు వచ్చాయి. 2వ వార్డు లో 1580 ఓట్లు ఉండగా 1166 ఓట్లు పోలవగా అందులో 1153 ఓట్లు చెల్లాయి. అందులో బుర్ర కోంరయ్య (కాంగ్రేస్)కు 564, కోల రాయమల్లు (బిఆర్ఎస్)కు 539 ఓట్లు పోలయ్యాయి. 3వ వార్డు లో 1915 ఓట్లు ఉండగా 1238 ఓట్లు పోలవగా 1213 ఓట్లు చెల్లగా ఎరవెల్లి జగపతి (కాంగ్రేస్)771, పిల్లలమర్రి నారాయణ (బిఆర్ఎస్) 417 ఓట్లు వచ్చాయి. 4వ వార్డు లో 1880 ఓట్లు ఉండగా 1231 ఓట్లు పోలవగా 1215 చెల్లగా అందులో కన్నం యుగదీశ్వర్ (బీజేపీ)కు 515, తాళ్లపల్లి శశికాంత్‌గౌడ్ (బిఆర్ఎస్)414 ఓట్లు వచ్చాయి.

5వ వార్డు లో 1530 ఓట్లు ఉండగా 1058 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 1049 ఓట్లు చెల్లగా అందులో కట్ల పూర్ణచందర్ (బిఆర్ఎస్)కు 522, సీపీఐ అభ్యర్థి గంగసారపు శ్రీనివాస్‌కు 372 ఓట్లు వచ్చాయి. 6వ వార్డు లో 1485 ఓట్లు ఉండగా 1023 ఓట్లు పోలవగా 1015 చెల్లగా ఎరుకల రేణుక గణపతి (బిజేపీ)508, ఉడుత సరోజన (కాంగ్రేస్) 317) వచ్చాయి.7వ వార్డు లో 1548 ఓట్లు ఉండగా 791 ఓట్లు పోలవగా రత్నం సుమాంజలి (బిఆర్ఎస్) 310, గొడుగు వనజ (స్వతంత్ర్య) 190 ఓట్లు వచ్చాయి. 8వ వార్డు లో 1987 ఓట్లు ఉండగా 1309 ఓట్లు పోలవగా 1289 ఓట్లు చెల్లాయి. అందులో బెజ్జల శ్యామల (బిఆర్ఎస్)649, సోతుకు రమ (కాంగ్రేస్) 631 ఓట్లు వచ్చాయి. 9వ వార్డు లో 2119 ఓట్లు ఉండగా 1703 ఓట్లు పోలవగా 1672 ఓట్లు చెల్లగా అప్పం కిషన్ (కాంగ్రేస్)878, పిల్లి వేణు (బిఆర్ఎస్) 703 ఓట్లు వచ్చాయి.10వ వార్డు లో 1558 ఓట్లు ఉండగా 1194 ఓట్లు పోలవగా అందులో 1187 ఓట్లు చెల్లగా అందులో పుల్లూరి మంజుల మాదవరావు (కాంగ్రేస్)కు 636, గండ్ర శోభ (బిఆర్ఎస్) 506 ఓట్లు వచ్చాయి. 11వ వార్డు లో 2275 ఓట్లు ఉండగా 1917 ఓట్లు పోలవగా 1879 ఓట్లు చెల్లగా అందులో మోతే రాజు (బిఆర్ఎస్)1064, గురిజాల రవి (కాంగ్రేస్) 734 ఓట్లు వచ్చాయి.12వ వార్డు లో 1426 ఓట్లు ఉండగా 1214 ఓట్లు పోలవగా 1202 ఓట్లు చెల్లగా బొంతల సతీష్‌కుమార్ (బిఆర్ఎస్)646, ముత్యాల శ్యాం (కాంగ్రేస్) 529 వచ్చాయి. 13వ వార్డు లో 1819 ఓట్లు పోలవగా 1509 ఓట్లు చెల్లగా అందులో బడితెల వెంకటస్వామి (కాంగ్రేస్)701, మామిడి కుమార్ (బిఆర్ఎస్) 647 ఓట్లు పోలయ్యాయి. 14వ వార్డు లో 1993లో 1517 ఓట్లు పోలవగా 1481 ఓట్లు చెల్లగా అందులో మాకోటి శ్వేత ప్రభాకర్ (కాంగ్రేస్)743, దొంగల లలిత (బిజేపీ) 376 ఓట్లు పోలయ్యాయి. 15వ వార్డులో 1999 ఓట్లు ఉండగా 1052 ఓట్లు పోలవగా 1045 ఓట్లు చెల్లగా అందులో అంబాల శ్రీనివాస్ (కాంగ్రేస్)596, ధార పూలమ్మ (బిఆర్ఎస్) 299 ఓట్లు వచ్చాయి.

16వ వార్డు లో 1746 ఓట్లు ఉండగా 1139 ఓట్లు పోలవగా అందులో 1132 ఓట్లు చెల్లగా అందులో జ్యోతుల మంజుల (బిఆర్ఎస్)573, దాట్ల విజయ (బిఆర్ఎస్) 464 ఓట్లు పోలయ్యాయి. 17వ వార్డు లో 2077 ఓట్లు ఉండగా 1340 ఓట్లు పోలవగా అందులో 1331 ఓట్లు చెల్లగా బీర్తి కమలమదునయ్య (కాంగ్రేస్)841, బేతోజు వజ్రమణి (బిఆర్ఎస్) 385 ఓట్లు వచ్చాయి. 18వ వార్డు లో 1779 ఓట్లు ఉండగా 1142 ఓట్లు పోలవగా 1135 చెల్లగా అందులో ముంత సహదేవ్ (కాంగ్రేస్)585, గ్యాదంగి తిరుపతి (బిఆర్ఎస్) 449 ఓట్లు పోలయ్యాయి. 19వ వార్డులో 1853 ఓట్లు ఉండగా 975 ఓట్లు పోలవగా 1152 చెల్లగా కురిమిళ్ల శ్రీనివాస్ (కాంగ్రేస్)554, మాడ హరీష్‌రెడ్డి (బిఆర్ఎస్) 533 ఓట్లు పోలయ్యాయి. 20వ వార్డు లో 1573 ఓట్లు ఉండగా 975 ఓట్లు పోలవగా 964 ఓట్లు చెల్లగా అందులో ఇస్లావత్ రాజు నాయక్ (కాంగ్రేస్)494, నంగావత్ ప్రభాకర్ (బిఆర్ఎస్) 459 ఓట్లు వచ్చాయి. 21వ వార్డు లో 1561 ఓట్లు ఉండగా 717 ఓట్లు పోలవగా 711 ఓట్లు చెల్లగా అందులో ధరావత్ శారద సమ్మయ్య (కాంగ్రేస్)383, అంగోత్ స్వాతి (బిఆర్ఎస్) 323 ఓట్లు వచ్చాయి. 22వ వార్డు లో 1501 ఓట్లు ఉండగా 737 ఓట్లు పోలవగా బుర్ర రమాదేవి సదానందం (బిఆర్ఎస్)507, నమునూరి ప్రేమలత (కాంగ్రేస్) 219 ఓట్లు వచ్చాయి. 23వ వార్డు లో 1753 ఓట్లు ఉండగా 1107 ఓట్లు పోలవగా అందులో బండం రాజేశ్వరి (స్వతంత్ర్య)459, సిరుప అనిల్ (కాంగ్రేస్) 417 ఓట్లు వచ్చాయి.

24వ వార్డు లో 1851లో 1006 ఓట్లు పోలవగా 992 ఓట్లు చెల్లగా అందులో వేముల జ్యోతి శ్రీకాంత్ (సీపీఐ)490, మేకల రజిత (బిఆర్ఎస్) 345 ఓట్లు పోలయ్యాయి. 25వ వార్డు లో 1966 ఓట్లు ఉండగా 1345 ఓట్లు పోలవగా 1329 ఓట్లు చెల్లగా అందులో పొనగంటి మేఘన శ్రీనివాస్ (కాంగ్రేస్)985, రేగుల స్రవంతి (బిఆర్ఎస్0 321 ఓట్లు వచ్చాయి. 26వ వార్డు లో 1549 ఓట్లు ఉండగా 723 ఓట్లు పోలవగా 721 ఓట్లు చెల్లగా ఒరుగంటి రాధ ఐలయ్య(కాంగ్రేస్)376, పటాకుల రమాదేవి (బిఆర్ఎస్) 345 ఓట్లు పోలయ్యాయి. 27వ వార్డు లో 1634 ఓట్లు ఉండగా 795 ఓట్లు పోలవగా 787 ఓట్లు చెల్లగా వాసాల ఈశ్వరమ్మ (బిఆర్ఎస్) 419, ఎర్ర అనూష (సీపీఎం) 317 ఓట్లు పోలయ్యాయి. 28వ వార్డు లో 1551 ఓట్లు ఉండగా 659 ఓట్లు పోలవగా 657 ఓట్లు చెల్లగా బోగం నరేందర్ (బిఆర్ఎస్)337, సోతుకు ప్రవీణ్ (సీపీఐ) 201 ఓట్లు పోలయ్యాయి. 29వ వార్డు లో 1805 ఓట్లు ఉండగా 1204 ఓట్లు పోలవగా 1188 ఓట్లు చెల్లగా గండ్ర హరీష్‌రెడ్డి (బిఆర్ఎస్)567, పుల్ల మహేష్(కాంగ్రేస్)502 ఓట్లు వచ్చాయి. 30వ వార్డు లో 1781 ఓట్లు ఉండగా 1042 ఓట్లు పోలవగా 1030 చెల్లగా బొడ్డు అశోక్(కాంగ్రేస్) 570, జక్కం రవికుమార్ (బిఆర్ఎస్) 460 ఓట్లు పోలయ్యాయి.